
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 239 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 11 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 238 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 10 july 2024 PAGES : 8 PRICE : 5/-

## ఈడీ కొత్త ఛార్జిషీటు.. 37వ నిందితుడిగా కేజ్రీవాల్

- ఈ కేసులో 38 మందిని నిందితులుగా పేర్కొనగా, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేరును 37వ నిందితుడుగా చేర్చింది
- గోవా ఎన్నికల్లో ముడుపుల సొమ్ము వినియోగించిన విషయం ఆయనకు తెలుసునని వివరణ
- కేజ్రీవాల్ బెయిలుపై ఈడీ సవాల్..15న విచారణ



## మహారాష్ట్రలో కలవరపెడుతున్న రైతన్నల ఆత్మహత్యలు..

- 6 నెలల్లో 557 మంది మృతి
- తీవ్ర కరవు, అప్పుల భారం, పంట నష్టం వంటి కారణాల వల్ల ప్రాణాలు తీసుకుంటున్న రైతన్నలు
- వ్యవసాయం చేయలేక, అప్పులు తీర్చలేక అర్ధాంతరంగా తనువు చాలిస్తున్న వైనం
- ఐదు జిల్లాల్లో ఈ ఏడాది ఇప్పటి వరకూ 500 మందికిపైగా రైతులు ఆత్మహత్యలు





# మత్స్యశాఖను చూస్తే బాధనిపిస్తోంది

- గత ప్రభుత్వంలో ఈ శాఖ ఉందని కూడా ఎవరికీ తెలియదు: మంత్రి అచ్చెన్నాయుడు
- మత్స్యశాఖపై అచ్చెన్నాయుడు సమీక్ష
- మత్స్యశాఖ పరిస్థితి చూస్తుంటే చాలా బాధ కలుగుతోందన్న అచ్చెన్నాయుడు
- అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చినట్టు వెల్లడి
- వైసీపీ సర్కారు హయాంలో ఐదు హార్బర్లకు టెండర్లు పిలిచి సొంతవారికే కట్టబెట్టారు
- చంద్రబాబు పాలనలో మత్స్యకారులకు మళ్ళీ పూర్వ వైభవం తీసుకువస్తామని స్పష్టం

**విజయవాడ**

ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు నేడు మత్స్యశాఖపై సమీక్ష సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మత్స్యశాఖ పరిస్థితి చూస్తుంటే చాలా బాధ కలుగుతోందని అన్నారు. గత ప్రభుత్వంలో మత్స్యశాఖ ఉందన్న విషయం కూడా ఎవరికీ - మిగతా3లో

# పారిశ్రామికవేత్తలకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానం




- సంస్థలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది
- బీపీసీఎల్, విన్ ఫాస్ట్ కంపెనీల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ..
- ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు రూ.60వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంది
- ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు 4నుంచి 5వేల ఎకరాలు అవసరం
- విన్ ఫాస్ట్ అనే సంస్థ ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వియత్నాంలోనే పెద్ద పేరున్న సంస్థ.

**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పావులు కదుపుతున్నారు. ఈ మేరకు బీపీసీఎల్ విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులతో సచివాయలంలో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను వారితో చర్చించారు. పారిశ్రామికవేత్తలకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానం అని, సంస్థలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. ఏపీలో ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుపై బీపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. దీనిపై ఇప్పటికే ఢిల్లీ పర్యటన సందర్భంగా కేంద్ర పెద్దలతో బీపీసీఎల్ పెట్టుబడులపై ఆయన చర్చించారు. దానికి కొనసాగింపుగా నేడు సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు రూ.60వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు 4నుంచి 5వేల ఎకరాలు అవసరం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు సీఎంకు చెప్పారు. అవసరమైన భూములు కేటాయిస్తామని, 90రోజుల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు పూర్తి ప్రణాళికతో రావాలని చంద్రబాబు కోరారు. అక్టోబర్ నాటికి ఫీజిబిలిటీ రిపోర్టుతో వస్తామని - మిగతా3లో

## భారత్‌తో తమది వ్యూహాత్మక భాగస్వామ్యం

- భారత్-రష్యా సంబంధాలపై స్పందించిన అమెరికా
- భారత్-రష్యా మైత్రిపై ఆందోళన ఉన్నప్పటికీ తమది వ్యూహాత్మక భాగస్వామ్యమని వెల్లడి
- రష్యాతో సంబంధాలపై తమకు పూర్తి స్పష్టత ఉందన్న అగ్రరాజ్యం
- భారత ప్రధాని మోదీ రష్యాతో పాటు జెలెన్‌స్కీతోనూ మాట్లాడారన్న అమెరికా
- భారత్, రష్యా మధ్య ఎంతోకాలంగా ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయి



## క్రీడా శాఖను వైసీపీ భ్రష్టు పట్టించింది

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- రాష్ట్రంలో ఉన్న స్టేడియాలను ఆధునికరిస్తామని
- మంచి శిక్షణ ఇచ్చేలా తీర్చిదిద్దుతాం
- జగన్ ప్రభుత్వంలో క్రీడా శాఖ ఒకటి ఉంది అన్నది కూడా ప్రజలు మర్చిపోరు



**కడప**

రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేక పోయినా పులివెందుల్లో హాకీ ఆంధ్రప్రదేశ్ పోటీ నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా ఈ పోటీలను నిర్వహిస్తున్న హాకీ ఆంధ్రప్రదేశ్ అధికారులను అభినందిస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న స్టేడియాలను ఆధునికరిస్తామని చెప్పారు. మంచి శిక్షణ ఇచ్చేలా తీర్చిదిద్దుతామని వివరించారు. జగన్ ప్రభుత్వంలో క్రీడా శాఖ - మిగతా3లో




## భారత్-చైనా సరిహద్దుల్లో 108 కిలోల బంగారం స్వాధీనం

- తూర్పు లడఖ్‌లో చాంగ్ తాంగ్ సబ్ సెక్టార్ లో ఘటన
- పక్కా సమాచారంతో స్మగ్లర్ల ఆటకట్టించిన ఐటీబీపీ బలగాలు
- ఐటీబీపీ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో తొలిసారిగా బంగారం స్వాధీనం

# పోస్టుల కోసం... అధికారుల లాబీయింగ్

- అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ నేతలకు తొత్తులుగా వ్యవహరించారు.
- రూల్స్ పక్కనపెట్టి ఏం చేయమంటే అది చేసి చూపిచ్చారు.
- అలాంటి స్వామిభక్తులు ఇప్పుడు ప్రభుత్వం మారగానే ప్లేట్ మారుస్తున్నారు.
- ఇప్పుడు తిరిగి పవర్ ఎంజాయ్ చేయడానికి తమవంత ప్రయత్నాలు



**విజయవాడ**

ఐదు సంవత్సరాలు అడ్డగోలుగా అధికారాన్ని ఎంజాయ్ చేశారు. అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ నేతలకు తొత్తులుగా వ్యవహరించారు. వారి మాటే వేదమన్నట్లు.. రూల్స్ పక్కనపెట్టి ఏం చేయమంటే అది చేసి చూపిచ్చారు. అలాంటి స్వామిభక్తులు ఇప్పుడు ప్రభుత్వం మారగానే ప్లేట్ మారుస్తున్నారు. ఇప్పుడు తిరిగి పవర్ ఎంజాయ్ చేయడానికి తమవంతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కూటమి నేతలతో బంధుత్వాలు కలుపుకుంటూ కీలక స్థానాలలో పోస్టింగ్‌ల కోసం లాబీయింగ్ - మిగతా3లో

# మత్స్యశాఖను చూస్తే బాధనిపిస్తోంది

-మొదటిపేజీ తరువాయి

తెలియదని వ్యాఖ్యానించారు. వైసీపీ సర్కారు హయాంలో ఐదు హార్బర్లకు టెండర్లు పిలిచి సొంతవారికే కట్టబెట్టారని, రెండోసారి నాలుగు హార్బర్లను వైసీపీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఇచ్చారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. మత్స్యకారులకు డీజిల్ రాయితీ రూ.10 కోట్ల బకాయి ఉందని వెల్లడించారు. డీజిల్ సబ్సిడీ బకాయిలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.
మత్స్యకార భృతిపై సర్వే చేసి 20 రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులకు నిర్దేశించినట్టు వివరించారు. మత్స్య పరిశ్రమ ఎగుమతుల వృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలని, ఎగుమతులకు ఉన్న అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించినట్టు అచ్చెన్నాయుడు వెల్లడించారు.

మత్స్యశాఖ దుస్థితి చూస్తే చాలా బాధగా అనిపించిందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం జాతీయ మత్స్యశాఖ దినోత్సవరం సందర్భంగా మత్స్యకారుల



అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తాను బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటి సారిగా రివ్యూ నిర్వహించానని తెలిపారు. అత్యంత సుదీర్ఘ సాగరతీరం ఉన్న రాష్ట్రం ఏపీ అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఈ శాఖ ఉందా అనే విధంగా తయారు చేశారని మండిపడ్డారు. నాలుగు హార్బర్లు ఉన్నాయని.. అందులో రెండు పని చేస్తున్నాయి, రెండు పని చేయటం లేదన్నారు. హార్బర్లు ఎక్కువగా ఉంటే మత్స్య సంపద అభివృద్ధి చెందుతుందని తెలిపారు. హార్బర్స్ పూర్తిగా నిర్వీర్యం అయ్యాయన్నారు.
వైసీపీ ప్రభుత్వం మొదటి ప్యాకేజిలో 5 హార్బర్లకు కాంట్రాక్టు పిలిచి సొంత వారికి కట్టబెట్టారని ఆరోపించారు. రెండవ పేజ్‌లో 4 హార్బర్లకు టెండర్లు పిలిచారన్నారు. 2014-19 వరకు మత్స్య శాఖ అభివృద్ధి చెందిందని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలనలో మత్స్యకారులకు మళ్ళీ పూర్వ వైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. మత్స్యకారులకు ఇచ్చే సబ్సిడీని టీడీపీ సానుభూతి పరులకు ఇవ్వకుండా వైసీపీ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి అయితే సబ్సిడీ అందలేదో వారి గురించి పూర్తి వివరాలు తెలియజేయాలని అధికారులను కోరానన్నారు. టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి మత్స్యకారులు పార్టీకి అండగా ఉన్నారని... వారికి తాము అండగా ఉంటామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# పోస్టుల కోసం... అధికారుల లాబీయింగ్

-మొదటిపేజీ తరువాయి

చేసుకుంటున్నారు. దాంతో అర్హత ఉన్నా వివిధ కారణాలతో లూప్ లైన్ లో ఉన్న అధికారులు ఇదేం గోలని టెన్షన్ పడుతున్నారంట.ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వ హాయంలో ఎన్నడూ లేని విధంగా పోలీస్, రెవెన్యూ లాంటి కీలక విభాగాలలో పోస్టింగ్ విషయంలో జరిగిన తంతుపై రాష్టమంతా నివ్వెర పోయింది. కొంతమందికి అసలు పోస్టింగ్ ఇవ్వడం అటుంచి కనీసం లూప్ లైన్ లో అవకాశం కూడా ఇవ్వలేదు. దీంతో వారు మూడు సంవత్సరాల పాటు జీతాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి వారు రాష్ట వ్యాప్తంగా వందల సంఖ్యలో ఉన్నారు. సమర్థత ఉన్నప్పటికి వర్గం , సానుభూతి పరుడు లాంటి కారణాలతో ఇబ్బంది పెట్టారు. పోలీసు, రెవెన్యూ విభాగాలలో ఇలాంటి పరిస్థితి ఎక్కువగా కనిపించింది.పలువురు అధికారులు గత ప్రభుత్వంలో చాలా హడావుడి చేసారు. కీలక స్థానాలో పనిచేశారు. మాజీ సీఎం జగన్‌కు ఆప్తులైన నాయకులు ఏం చెబితే అదే చేశారు. దాంతో టీడీపీ, జనసేన నాయకులు అప్పట్లో వారికి టార్గెట్ అయి పలు సమస్యల్లో ఇరుక్కున్నారు. అప్పట్లో టిడిపి శ్రేణులు అటువంటి అధికారులు, నేతలపై బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఎన్నికల పోలింగ్ , తర్వాత కౌంటింగ్ కు ముందు కూడా టీడీపీ , కూటమి నాయకులపై చంద్రగిరి, తిరుపతి, పుంగనూరు లాంటి చోట్ల కేసులు నమోదు చేసారంటే ఎంత స్వామి భక్తిని ప్రదర్శించారో అర్థం అవుతుంది.ఇలాంటి వారంతా ఇప్పుడు ఒక్కసారిగా అధికారం మారడంతో.. కూటమి నేతలతో బంధుత్వాలు కలుపుతూ.. గతంలో వారికి సన్నిహితులమని చెప్పుకుంటూ పోస్టింగ్స్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. కీలక పోస్టుల కోసం పెద్ద మొత్తం డబ్బులు ఇస్తామని




ప్రతిపాదనలు కూడా పెడుతున్నారంట. తిరుపతి నగర పాలక సంస్థలో మాస్టర్ ప్లాన్ రహాదారులు, టిడిఅర్ బాండ్స్ కుంభకోణంలో కీలక పాత్రధారి అయిన ఓ అధికారి అయితే నేను మీవాడినే గతంలో మీతోనే తిరిగాను. గత్యం తరం లేక వారు చెప్పినట్లు చేయాల్సి వచ్చిందంటూ.. ఎంతైనా ఇస్తాను తనను ఆ పోస్టులోనే కొనసాగించమని నాయకుల చుట్టు తిరుగుతున్నాడంట. అయితే అతని గురించి తెలిసిన వారు సిఫార్సు చేయడానికి భయపడుతున్నారంట.ఇక పోలీసు విభాగంలోని గత ఐదు సంవత్సరాలు హాడావుడి చేసిన వారు సైతం ఇప్పుడు తాము చాల నిజాయితీగా పనిచేసామని.. అంతేకాక చాలా సార్లు కేసుల నుంచి బయట పడవేసామంటూ అంటు ఎమ్మెల్యేల చుట్టు తిరుగుతున్నారంట. అయితే కొంతమంది ఎమ్మెల్యేలు మాత్రం మీరు గత ఐదు సంవత్సరాలలో ఎక్కడ పోస్టింగ్ చేసారో వివరాలు ఇవ్వండి పరిశీలిస్తామని అంటున్నారంట. గతంలో వారు ఎక్కడా పనిచేసారో అయా ప్రాంతాల టీడీపీ నాయకులతో మాట్లాడి వారి గురించి ఎంక్వైయిరీ చేస్తున్నారు.చిత్తూరు జిల్లాలో వైసీపీ నుంచి వచ్చి కూటమిలో గెలిచిన ఎమ్మెల్యేల చుట్టు ప్రదక్షిణాలు ఎక్కువుగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. అప్పట్లో వారితో సన్నిహితంగా మెలిగిన వారు మీకోసం అప్పుడు చేసాము. ఇప్పుడు మీరు అవకాశం ఇవ్వండి అని వత్తిడి తేస్తున్నట్లు సమాచారం. అయితే సిఐ నుంచి పైస్థాయి అధికారుల బదిలీలన్నీ పై నుంచి నడుస్తాయని చెప్పడంతో సదరు అధికారులు బిక్కచచ్చిపోతున్నారంట. వారి లాబీయింగ్ వ్యవహారం చూస్తూ.. గత ఐదు సంవత్సరాలుగా అర్హతలకు తగ్గ పోస్టింగ్‌లు లేక రాష్టం నలుమూలాల విసిరి వేయబడ్డ వారంతా ఇప్పుడైనా తమకు న్యాయం జరుగుతుందా లేదా అనే సందేహపడే పరిస్థితులు వచ్చాయంటరెవెన్యూ శాఖలో సైతం ఇలాంటి దందా నడుస్తోంది. అడ్డగోలుగా పనిచేసి అక్రమాలకు సహకారించిన అధికారులు.. మీకు కూడా ఇలాగే పనిచేస్తాం.. మాకు అవకాశం ఇవ్వండి.. రెవెన్యూ లొసుగులతో మీకు లాభాలు కల్పిస్తామని అధికార నేతలకు ఓపెన్ అఫర్లు ఇస్తున్నారంట. అయితే అప్పట్లో ఇక్కట్లు ఎదుర్కొన్న ప్రజా ప్రతినిధులు వటకే చెప్పడం లేదంటున్నారు. ఆర్డీఓ స్థాయి అధికారుల వ్యవహారం అంతా పై వారు చూసుకుంటారని ఎంఆర్వోతో పాటు కింది స్థాయి సిబ్బంది అయితే తాము చూస్తామని గతంలో తమను ఇబ్బందిపెట్టిన మీకు సహకరించే ప్రసక్తి లేదని తెగేసి చెప్తున్నారంట. మొత్తం మీద అధికార మార్పిడి తర్వాత పోస్టింగ్‌ల కోసం పోలీసులు ,రెవెన్యూలో తెగ లాబీయింగ్ జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఆర్టీఓ, మున్సిపాలిటీల్లో కూడా ఇదే తతంగం నడుస్తోందంట. చూడాలి మరి వారి లాబీయింగులు ఎంత వరకు పనిచేస్తాయో.

# ఫైర్ బ్రాండ్.... కోటంరెడ్డి

**నెల్లూరు :** ఉమ్మడి నెల్లూరు జిల్లా పదికి పది సీట్లు టీడీపీ పరమయ్యాయి. వైసీపీ కంచుకోటలు సైతం పేకమేడలా కూలిపోయాయి. పసుపు జెండా రెపరెపలాడింది. అసలు అవకాశమే లేదు అనుకున్న చోట ఇంతటి ఘన విజయం ఎలా దక్కింది. రాష్ట్రం మొత్తం కూటమి హవా వీచినట్లే.. నెల్లూరులోనూ సైకిల్ స్పీడ్ కొనసాగిందా? లేక ఇంకేమైనా కారణముందా? అంటే కచ్చితంగా ఓ పేరు వినిపిస్తుంది.. ఆ పేరే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. పదునైన విమర్శలతో వైసీపీ కోటలను కూల్చేసిన గ్రనేడ్ మన్ కోటంరెడ్డి. ఫ్యాన్ రెక్కలు విరిచి సైకిల్‌కు కొత్త జవసత్వాలు తెచ్చేలా తొలి అడుగు వేశారు కోటంరెడ్డి.వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి? ఎన్నికలకు ఏడాది ముందు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా మెలిగిన శ్రీధర్‌రెడ్డి? అంతేస్థాయిలో విభేదించి ఆయనకు దూరమయ్యారు. కోటంరెడ్డి టీడీపీలో చేరినంతవరకు ఒకలా ఉండేలా జిల్లా రాజకీయాలు? ఆయన పార్టీ మారిన తర్వాత ఒక్కసారిగా మారిపోయాయి. కోటంరెడ్డితో టీడీపీలోకి మొదలైన వలసలు? ఆ తర్వాత మరో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఓ ఎంపీ టీడీపీ గూటికి చేరేలా చేసింది. ఇలా నెల్లూరులో టీడీపీకి కొత్త జోష్ తేవడంలో కోటంరెడ్డి పాత్రను ప్రముఖంగా చెబుతున్నారు పరిశీలకులు.ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 అసెంబ్లీ, 2 పార్లమెంట్ నియోజకవర్గాలున్నాయి. గత ఎన్నికల వరకు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైసీపీ బలంగానే ఉండేది. 2014 ఎన్నికల్లో 7 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటే.. 2019లో పదికి పది అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి క్లీన్ స్వీప్ చేసింది వైసిపి. నెల్లూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లోనూ విజయ ఢంకా మోగించింది. 54 డివిజన్‌లను క్లీన్ స్వీప్ చేసింది. కాని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. వైసిపి కంచుకోట బ్లాస్ట్ అయింది. ఈసారి అన్ని స్థానాలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి వైసీపీ కంచుకోటను తన వశం చేసుకుంది.జిల్లాలో




వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంతలా డ్యామేజ్ అవడానికి ప్రధాన కారణం టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిదే అంటున్నారు పరిశీలకులు. వైసీపీపై ఆయన చేసిన తిరుగుబాటే ఆ పార్టీకి నష్టాన్ని కలిగించిందంటున్నారు. సంచలన రాజకీయాలకు కేరాఫ్‌గా చెప్పే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన వ్యూహచాతుర్యంతో వైసీపీని దెబ్బతీశారు. ఫైర్ బ్రాండ్ లీడర్ అయిన కోటంరెడ్డి వైసీపీలో కీలక నేతగా వ్యవహరించేవారు. 2019లో వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి గత ఏడాది ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారు. తిరుమలకు పాదయాత్రగా వెళ్లిన అమరావతి రైతులను నెల్లూరులో కోటంరెడ్డి కలవడంతో మొదలైన వివాదం?. ఫోన్ ట్యాపింగ్‌కు దారితీయడం? చివరకు వైసీపీ నుంచి బయటకు వచ్చినంతవరకు వెళ్లింది.పార్టీ పట్ల విధేయతతో వ్యవహరించిన తనను తీవ్రంగా అవమానించడం, అనుమానించడం తట్టుకోలేని కోటంరెడ్డి కసితో పనిచేసి వైసీపీ కోటను కూల్చేశారు. నెల్లూరు రూరల్ నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసిన కోటంరెడ్డి 36 వేల ఓట్ల మెజారిటీ గెలవగా, ఆయన ఎఫెక్ట్ జిల్లాలో మిగతా నియోజకవర్గాల్లోనూ పనిచేసింది. దీంతో జిల్లాలో పది నియోజకవర్గాల్లోనూ పసుపు జెండా రెపరెపలాడుతోందిఫోన్ టాపింగ్ ఎపిసోడ్‌తో గత ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన కోటంరెడ్డి? రాజకీయంగా చాలా దూకుడు చూపారు. వరుసగా మీడియా సమావేశాలు పెట్టి రోజుకొక ట్విస్ట్‌తో వైసీపీని ముప్పుతిప్పలు పెట్టారు కోటంరెడ్డి. వైసీపీని డ్యామేజ్ చేసి తన ఇమేజ్‌ను అమాంతం పెంచుకున్నాడు. తన తిరుగుబాటుతో ప్రభుత్వ వ్యతిరేకుల్లో ధైర్యం నింపి? టీడీపీ ప్రగతికి దోహదపడ్డారు. కోటంరెడ్డిని కెలికి వైసీపీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సివచ్చిందని చెబుతున్నారు పరిశీలకులు. కోటంరెడ్డి తిరుగుబాటుతో మొదలైన వైసీపీ పతనం నెల్లూరును పసుపు మయం చేసింది.కోటంరెడ్డి తర్వాత ప్రస్తుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వంటి బలమైన నేతలు టీడీపీలో చేరడం ఆ పార్టీలో జోష్ నింపింది. వైసీపీ నుంచి బయటకొచ్చిన సీనియర్ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి తాము గెలవడమే కాకుండా జిల్లాలో టీడీపీని గెలిపించడం, వైసీపీని కూకటివేళ్లతో సహా పెకిలించడం అందరి దృష్టిని ఆకర్షించింది.

## పారిశ్రామికవేత్తలకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానం

-మొదటిపేజీ తరువాయి

బీపీసీఎల్ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు చెప్పారు. అనంతరం విన్ ఫాస్ట్ ప్రతినిధులతోనూ చంద్రబాబు సమావేశం అయ్యారు. విన్ ఫాస్ట్ అనే సంస్థ ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వియత్నాంలోనే పెద్ద పేరున్న సంస్థ. ఈ కంపెనీ సీఈవో పామ్ సాన్ చౌతోపాటు



సంస్థ ప్రతినిధులు కూడా ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి చంద్రబాబు వారికి వివరించారు. ఈవీ, బ్యాటరీ తయారీ ప్లాంట్లు రాష్ట్రంలో నెలకొల్పాలని సీఎం వారిని కోరారు. ప్లాంటుకు అవసరమైన భూమి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలా సహకరిస్తామని, పెట్టుబడులు పెట్టాలని వారిని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. భేటీకి ముందు బీపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు విందు ఇచ్చారు.

## క్రీడా శాఖను వైసీపీ భ్రష్టు పట్టించింది..

-మొదటిపేజీ తరువాయి

ఒకటి ఉంది అన్నది కూడా ప్రజలు మర్చిపోరని విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ చివరి పాలనలో 'ఆడుదాం ఆంధ్ర' అంటూ ఒక ఈవెంట్ మాత్రమే నిర్వహించారని గుర్తుచేశారు. 'ఆడుదాం ఆంధ్రా'కు రూ.130 కోట్లు ఖర్చు చేసి క్రీడాకారుల కడుపు కొట్టారని మండిపడ్డారు.క్రీడాకారుల జీవితాన్ని వాళ్ల చేతుల్లోకి తీసుకొని రూ.130 కోట్లు ఖర్చుచేశారన్నారు. క్రీడాకారుల కోసం కాకుండా కేవలం వైసీపీ నాయకుల ప్రచారం కోసం వాడుకున్నారని ధ్వజమెత్తారు. క్రీడాకారుల సొమ్ము వాడుకున్న వారి నుంచి కక్కిచ్చేందుకు ప్రత్యేకంగా కమిటీ వేస్తున్నామని ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులతో పేద గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల ద్వారా శాప్ ద్వారా క్రీడా పోటీల నిర్వహిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎక్కడి నేతలు... అక్కడే గప్ చిప్

**గుంటూరు :** అధికారంలో ఉండగా వీరావేశం ప్రదర్శించారు. తోటి నాయకుల పై తోడ కొట్టారు. తమకు ఎదురు లేదని ఎవరు పోటీ రారని బీరాలు పలికారు. నాయకుల మెప్పుకోసం మీసాలు మెలేశారు. ప్రజెంట్ అధికారం పోయింది. ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారో అడ్రస్ లేరు. అది ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 10 సంఖ్యలో లీడర్లు అజ్ఞాతంలోకి వెళ్లిపోతున్నారు. కేసుల భయంతో ఇతర ప్రాంతాలకు వెలుతున్న నేతలు కోర్టుల ద్వారా ఉపశమనం పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వైసీపీలో గందరగోళం నెలకొంది.ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, యువజన విభాగం కోఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చైతన్య ఇలా చెప్పుకుంటే పోతే ఎంతోమంది నేతలు ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వైసీపీ నేతలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడంతో కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పదిహేడు నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు ఓడిపోయారు. మొట్టమొదటి సారి కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కార్యకర్తలకు ధైర్యం చెప్పి ముందుండి నడిపించాల్సిన నేతలు తలోదిక్కుకు వెళ్లిపోయారు. ఎమ్మెల్యేలు లేకపోతే కనీసం ఎమ్మెల్సీలైనా అండగా ఉంటారనుకుంటే వారు కూడా అందుబాటులో లేకపోవడం కార్యకర్తలను మరింత కృంగదీసింది.కేసుల భయంతోనే ముఖ్య నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయడంతోనే ఇతర నేతల్లో ఆందోళన మొదలైంది. పిన్నెల్లి అరెస్టు రిమాండ్‌లో ఉన్నా ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి ఎక్కడున్నది ఇంతవరకూ తెలియదు. పిన్నెల్లి బ్రదర్స్ తో పాటు వారి ప్రధాన అనుచరుడు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్ కూడా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కిషోర్ పై అనేక కేసులున్నాయి. పంచాయతీ ఎన్నికల సమయంలో టీడీపీ నేతల కారుపై దాడి చేసిన నిందితుల్లో కిషోర్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ప్రభుత్వం మారడంతోనే ఆ కేసుల్లో అరెస్ట్ చేస్తారన్న భయంతో వెంకట్రామిరెడ్డి, కిషోర్ ఇద్దరూ కూడా విదేశాలకు వెళ్లిపోయారని అనుకుంటున్నారు.ఇక కేంద్ర టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసు గుంటూరు నేతల్ని వెంటాడుతోంది. దాడుల్లో పాల్గొన్నారని పలువురి కేసు నమోదు చేయడమే కాకుండా ప్రభుత్వం సిట్ కూడా వేసింది. దీంతో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ అప్పి రెడ్డి ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. దాడిలో పాల్గొన్న విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య కూడా ఎక్కడున్నాడో తెలియడం లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుండి చైతన్య గుంటూరులో కనిపించడం లేదు.వీరితో పాటు పలువురు కార్పోరేటర్లు, కార్పోరేటర్ల భర్తలు కూడా గుంటూరు వదిలి వెళ్లిపోయారు. కార్పోరేటర్ రోషన్, గురవయ్యలతో పాటు కార్పోరేటర్లు రమేష్, రాజేష్ లు ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. ఇప్పటికే కార్పొరేటర్ అంచాల వెంకటరెడ్డి టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అరెస్ట్ అయ్యారు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వైసీపీ నేతలతో పాటు కార్యకర్తల్లోనూ కేసులు భయం వెంటాడుతోంది. అయితే ముఖ్య నేతలు అజ్ఞాతంలోకి వెళ్లడంపై కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. న్యాయ పోరాటం చేయకుండా ఎన్నాళ్లు దాక్కుంటారని ప్రశ్నిస్తున్నారు.

## ఇసుకపై ట్వీట్... వార్.

**విశాఖపట్టణం :** ఆంధ్రులకు ఇకపై ఫ్రీ ఇసుక అందించేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు సైతం నిన్న జారీచేసింది. కాగా ఈ అంశంపై టీడీపీకి వైసీపీకి మధ్య ట్వీట్ వార్ జరుగుతోంది. చంద్రబాబు చెప్పింది ఎప్పుడూ చేయరని,




అబద్ధాలు చెప్పడం.. మోసం చేయడం బాబు నైజమని వైసీపీ ఆరోపించింది. అలానే పేరుకే ఉచిత ఇసుక విధానమని.. దీని పేరుతో కూటమి నేతలు కోట్లు దోచుకుంటున్నారని మండిపడింది.ఇసుక ఉచితంగా ఇవ్వకపోగా స్టాక్‌యార్డుల వద్ద దారుణమైన రేట్లతో ఇసుకను విక్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం ప్రకటించిన ధరలు ఒకసారి చూస్తే.. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం డిపో దగ్గర టన్ను ఇసుక. రూ.1225లు, విశాఖనగరంలో ఉన్న అగనంపూడి డిపోవద్ద టన్ను ఇసుక రూ.1394లు, అనకాపల్లి జిల్లా నక్కపల్లి డిపోవద్ద వద్ద టన్ను ఇసుక ధర రూ.1125లు దాదాపు ఇవే రేట్లతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల్లో ఇసుక అందించిందని పేర్కొంది.అంతేకాదు నియోజకవర్గాల వారీగా రేట్లు ప్రకటించి అత్యంత పారదర్శకంగా ఇసుకను వైసీపీ అందించిందని, యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలు చెల్లించిన ధర నేరుగా ప్రభుత్వ ఖజానాకు ఏడాదికి రూ.750 కోట్లు చేరిందని, ఇప్పుడు ఈ డబ్బు నేరుగా టీడీపీ కూటమి నాయకుల జేబుల్లోకి వెళ్తోందని ఆరోపించింది. అలానే మీరు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు విజ్ఞులని.. వారు అన్ని గమనిస్తూనే ఉంటారని. సరైన సమయంలో బుద్ధి చెబుతారని వైసీపీ ట్వీట్ చేసింది.కాగా ఈ ట్వీట్‌పై టీడీపీ ఘాటుగా స్పంధించింది. అవును ఇసుక ఫ్రీనే.. ఇసుకకి రూపాయి తీసుకున్నట్టు నిరూపిస్తే, జగన్‌ను అసెంబ్లీలో మొదటి బెంచీలో కూర్చోపెట్టమని, చంద్రబాబుకు రిఫర్ చేస్తామని తెలిపింది. నువ్వు ఎంత విష ప్రచారం చేసినా, ఉచిత ఇసుక తీసుకునే ప్రజలకు తెలుసని, 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు తెలుసని.. నువ్వు ఎంత తప్పుడు ప్రచారం చేస్తే, అంత దిగజారుతావంటూ టీడీపీ మండిపడింది.ఇసుక ఫ్రీ.. అనేది 2019కి ముందే ఉన్న విధానం అని.. ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదని స్పష్టం చేసింది. లోడింగ్, రవాణా చార్జీలు భరించాలి.. అవి కూడా ఫ్రీ ఇవ్వాలంటే, ఎలాగూ తాడేపల్లి కొంపలో ఖాళీనేగా, వచ్చి లోడింగ్ చేస్తే ప్రజలకు లోడింగ్, రవాణా చార్జీలు కూడా ఉండవని.. ప్రజలకు కూడా సేవ చేసినట్టు ఉంటుందని జగన్‌ను ఎద్దేవా చేసింది. ఒకసారి మీ ముతా ఆలోచించండి అంటూ టీడీపీ ట్వీట్ చేసింది.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యేలు కుందురు, ఉడుముల

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 10)**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యేలు కుందురు నాగార్జునరెడ్డి, ఉడుముల శ్రీనివాసులురెడ్డిలు బుధవారం తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఓటమితో ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదని, ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎళ్ళవేళలా అండగా ఉంటానని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.



# మధ్యాహ్న భోజన రికార్డులు పక్కాగా ఉండాలి

## కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 10)**
మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం ఆమె ఒంగోలు నగరంలోని పి.వి.ఆర్.నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో భోజనం తింటున్న విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా.. లేదా.. అని విద్యార్థులను ఆరా తీశారు. స్వయంగా కలెక్టర్ కూడా భోజనం తిని దాని నాణ్యతను పరిశీలించారు. మెనూ చార్టును పబ్లిక్‌గా డిస్ప్లే చేయాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అందించడానికి ప్రభుత్వం సరఫరా చేస్తున్న కోడిగుడ్లు, వేరుశనగ చిక్కీల రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. (తరువాయి 4లో...)

# మహిళా కానిస్టేబుల్ అరుణను సస్పెండ్ చేయాలి

**దిశలో వన్ ఉమెన్ షో**
**మహిళా పోలీస్ స్టేషన్ నాదేనంటున్న అరుణ**
**బాధితులపై దౌర్జన్యం**
**చిటికలేస్తూ చిందులు**
**అమాయకులపై తప్పుడు కేసులు పెట్టాలని శాసనం**
**మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య డిమాండ్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)
చట్టబద్ధతలేని దిశా పోలీస్ స్టేషన్లో డిఎస్పి స్థాయిని మించి అనధికారకంగా హల్చల్ చేస్తు ఫిర్యాదుదారులపై దౌర్జన్యం చేస్తు తనదే పోలీస్ స్టేషన్ అని అహంకారం ప్రదర్శిస్తున్న బ్రిటిష్ పోలీసులా వ్యవహరిస్తున్న మహిళ కానిస్టేబుల్ ఎం.అరుణ పిసి నెంబర్ 195ను సస్పెండ్ చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ధారా అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒంగోలుకు చెందిన కొలసలకోట శ్రీనివాసరావు అతని
(తరువాయి 4లో...)



# ఆగని అక్రమాలు

## ఉమ్మన్నపల్లి చెరువులో అక్రమంగా కలప నరికివేత అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 10)**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మారింది. కూటమి ప్రభుత్వం వచ్చినా వైసీపీ నాయకుల అక్రమాలకు అడ్డు లేకుండా పోతుంది. అందినకాడికి దండుకునే పనిలో ఉన్నారు. అందులో భాగంగా హనుమంతునిపాడు మండలం ఉమ్మన్నపల్లి చెరువులో ఉన్న లక్షల విలువ చేసే చిల్ల కర్రను అక్రమంగా నరుకుతున్నారు. గత నాలుగు రోజులుగా చిల్లకర్రను నరుకుతున్నా ఇరిగేషన్, పంచాయతీ అధికారులు పట్టించుకోలేదు. స్థానిక ఉమ్మన్నపల్లి టీడీపీ నాయకులు బుధవారం తహశీల్దార్ కిషోర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. స్పందించిన తహశీల్దార్ విఆర్ఓ సుబ్బయ్యను విచారణకు ఆదేశించారు. చెరువు తొట్టిలో అక్రమంగా చిల్లకర్ర నరుకుతున్న విషయాన్ని చూసి తహశీల్దార్‌కు నివేదిక అందించారు. ఉమ్మన్నపల్లికి చెందిన వైసీపీ నాయకులు అక్రమంగా కలపను నరుకుతున్నట్లు గుర్తించారు. విఆర్ఓ చెరువు వద్దకు వస్తున్న విషయాన్ని గ్రహించి ట్రాక్టర్‌ను దూరంగా తీసుకెళ్ళారు. ట్రాక్టర్ డ్రైవర్ గాలం రామాంజనేయులు, చిల్లకర్ర కొట్టే మేస్త్రి కొణిదల

4

# వెలుగు కథనంపై స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల





వెలుగు
నిత్యం మురుగు వాసన
పట్టించుకోని గత ప్రభుత్వం
ప్రజల అవస్థలు

## ఎమ్మెల్యే ఆదేశాలతో డ్రైనేజీని తీయించిన అధికారులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**
షణ్ముఖ వెలుగు దినపత్రికలో బుధవారం "నిత్యం మురుగు వాసన" పేరుతో కథనం ప్రచురితమైంది. ఈ కథనం పై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తక్షణమే స్పందించారు. సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో 19వ డివిజన్ టిడిపి నాయకులు, మునిసిపల్ సిబ్బంది బుధవారం ఉదయం 19వ డివిజన్‌లోని భాగ్యనగర్ 4వ లైన్ వద్ద డ్రైనేజీని తీయించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 19వ డివిజన్ అధ్యక్షులు ఇందుర్తి మారుతీరావు, హరిబాబు, లక్ష్మీనారాయణ మున్సిపల్ సిబ్బందితో దగ్గరుండి డ్రైనేజీని తీయించారు. గుంతలను కూడా పూడ్చి వేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపి, రోడ్డు పై (తరువాయి 4లో...)

# కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యం

**విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి**
**పెండింగ్‌లో ఉన్న కనెక్షన్లు తక్షణమే ఇవ్వాలి**
**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**
**త్వరలో ప్రజలకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు**
**ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**
**బాపట్లకు పారిశ్రామిక, పర్యాటక రంగాలలో అభివృద్ధికి తోడ్పాటు**
**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**
**గంజాయి సమస్య పూర్తిగా అరికట్టేందుకు చర్యలు**
**ఎస్పీ వకుల్ జిందల్**






**(షణ్ముఖ వెలుగు బ్యూరో, బాపట్ల, జులై 10)**
అందరూ కలిసికట్టుగా పనిచేస్తే బాపట్ల జిల్లా అభివృద్ధి సాధ్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. తొలుత అధికారుల నుంచి ప్రజా ప్రతినిధులకు ఘన స్వాగతం లభించింది. అధికారులంతా ప్రజా ప్రతినిధులకు పరిచయం చేసుకున్నారు. అనంతరం జల వనరులు, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల పనితీరుపై సమీక్ష జరిగింది. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి రవికుమార్ కోరారు. పరిపాలనలో సుదీర్ఘ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం పనిచేస్తున్నారని చెప్పారు. (తరువాయి 4లో...)

# మహిళా కానిస్టేబుల్ అరుణను సస్పెండ్ చేయాలి

భార్య సుమాంజలి చేసిన ఫిర్యాదులో విచారణకు వెళ్లిన కొలసనకోట శ్రీనివాసరావు బంధువుల్ని కుల సంఘ నాయకుల్ని మహిళా కానిస్టేబుల్ ఎం అరుణ పిసి నెంబర్ 195 దుర్భాసలాడారు. పోలీస్ స్టేషన్లో భర్త తరపు బంధువులని అనుమతించ లేదు మహిళా ఎస్సై రాజ్యలక్ష్మి ఏఎస్ఐ చలపతిరావు తదితర ఉన్నతాధికారుల సమక్షంలోనే మహిళా కానిస్టేబుల్ వన్ ఉమెన్ షో చేశారు. పోలీస్ స్టేషన్ తనదేనంటూ తన అనుమతి లేకుండా ఎవరు లోపలికి రాకూడదంటూ రంగులేశారు. అలాగే చిటికలు వేస్తూ శ్రీనివాసరావు బంధువుల్ని ఎస్సీ కుల సంఘ నాయకుల్ని మహిళా కానిస్టేబుల్ అరుణ బయటకు వెళ్లి పోవాలని మీరు వెళ్లి ఎస్పీకి చెప్పుకున్న నన్నేమి చేయలేరు అంటూ పెద్ద పెద్దగా అరిచి హంగామా చేసింది. పోలీస్ స్టేషన్లో పోలీసులు కట్టించి నవి కావని ప్రభుత్వం ప్రజల రక్షణకు కట్టించిన అన్న విషయాన్ని కానిస్టేబుల్ అరుణ గుర్తించుకోవాలన్నారు. యూనిఫామ్ సర్వీసులో ఉండి క్రమశిక్షణ తప్పి స్థానిక మహిళ ఎస్సై ముందే ఇన్చార్జి డిఎస్పి ల అరుణ ఓవర్ యాక్షన్ చేసిందన్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్ లోనే కుటుంబ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అరుణ ఏకపక్షంగా వ్యవహరించి సర్వీసు నిబంధనలను అధిగమించి పోలీస్ స్టేషన్ తన సొంత ఇల్లులా భావించి ఎస్సీ బాధితులను అవమానించడం బెదిరించడం చట్టప్రకారం నేరమన్నారు. కానిస్టేబుల్ ఆయన అరుణ ఇన్చార్జి దిశా డిఎస్పీల ఫేలై న్యాయం కోసం మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చిన వారిపట్ల ఒక వర్గానికి మరొకరిపై ఏకపక్షంగా చిందులు వేసే అధికారం లేదన్నారు. మహిళల కేసుల్లో కనీస విచారణ ఎస్సై స్థాయి అధికారి చేయాలే కానిస్టేబుల్కి ఆ అర్హత లేదన్నారు. మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చే వారి పట్ల వారి కాపురాలు నిలబెట్టే విధంగా తప్పు ఒప్పులు చూడకుండా ఒకరి వైపు ఒకల్త తీసు కొని అరుణ లాంటి వారి వలన మహిళా పోలీస్ స్టేషన్ కు రావాలంటే జనం భయపడుతున్నారన్నారు. సీసీఎస్ పోలీస్ స్టేషన్ కంటే మహిళ పోలీస్ స్టేషన్ లోనే భార్యల చేత భర్తల మీద, అత్తమామల మీద ,విదేశాల్లో ఉన్న వారిపై కూడా తప్పుడు ఫిర్యాదులు చేయించడం మహిళా పోలీస్ స్టేషన్లో రివాజు అయిందన్నారు. దీనిపై జిల్లా ఎస్పీ స్పందించి మహిళా పోలీస్ స్టేషన్ను ప్రక్షాళన చేయాలన్నారు. ముందు కానిస్టేబుల్ అరుణను సస్పెండ్ చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు. కేసులు పెట్టాలని శాసిస్తున్న మహిళా కానిస్టేబుల్ అరుణాను సస్పెండ్ చేయాలని మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య డిమాండ్ చేశారు.

# మధ్యాహ్న భోజన రికార్డులు పక్కాగా ఉండాలి






విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే సహించబోనని ప్రధాన ఉపాధ్యాయురాలికి స్పష్టం చేశారు. ఈ పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతుల నిర్మాణాలను, స్టోర్ రూమును, ఇతర వసతులను కలెక్టర్ పరిశీలించారు.

# ఆగని అక్రమాలు



ఇజ్రాయిల్ పై చర్యలు తీసుకోవాలని విఆర్ఓ నివేదించారు. అక్రమ కలపను తరలిస్తే కఠిన చర్యలుంటాయని అధికారులు తెలిపారు. చెరువులో చిల్ల కర్ర కొడుతున్న విషయాన్ని తహశీల్దార్ ఇరిగేషన్ అధికారులతో పాటు ఆర్డిఓ, కలెక్టర్కు నివేదిక పంపినట్లు తహశీల్దార్ కిషోర్రెడ్డి విలేకరులకు తెలిపారు.

# చేజర్ల మండల కేంద్రంలో మంత్రి ఆనం జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 10)

రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేజర్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం ముందు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచలరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ అధ్యక్షులు బూదళ్ల వీరారాఘవ రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షులు గుండాల విజయభాస్కరరెడ్డి, బీజేపీ నాయకులు బత్తల కృష్ణయ్య, తెలుగు యువత నాయకులు రావి కృష్ణా రెడ్డి, అరవ గోపి రెడ్డి మరియు ఆర్యవైశ్య నాయకులు, మైనారిటీ నాయకులు, బీసీ నాయకులు, ఎస్సీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పొలాల్లో కేబుల్ వైర్లు చోరీ

## లబోదిబోమంటున్న 30 మంది రైతులు సుమారు రూ.5లక్షల వరకు నష్టం ఉంటుందని అంచనా

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 10)

మండలంలోని చాట్లమడ అగ్రహారంలో పొలాలలోకి దొంగలు చొరబడి మోటార్ల దగ్గర ఉన్న ప్యానల్ బోర్డులు, కేబులు వైరులు దొంగలు చోరీ చేశారు. బుధవారం ఉదయం గ్రామ రైతులు పొలాల్లోకి వెళ్లి చూడగా రాత్రి దొంగలు చోరీ చేసినట్లు గుర్తించారు. సుమారు 30 మంది రైతుల పొలంలోకి వెళ్లి కేబుల్ వైరలు తీసుకోని పోయారు. దీనితో రైతులు ఉదయం పొలం లోకి వెళ్లి చూడగా అవి లేకపోవడంతో ఒక్కసారిగా కన్నీరు మున్నీరు కావడం జరిగింది. సుమారు వాటి విలువ 5 లక్షలు వరకు ఉండవచ్చని రైతులు చెబుతున్నారు. అనంతరం మండలంలోని పోలీస్ స్టేషన్కి వెళ్లి ఎస్ఐ వెంకట సైదులుకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ఐ స్పందించి కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తామన్నారు.

# కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యం




అత్యవసరమైన పనులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు చూడాలని, పెండింగ్లో ఉన్న కనెక్షన్లు తక్షణమే ఇవ్వాలన్నారు. తాగునీటి కొరత ఉన్నందున పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి తాగునీరు విడుదలైతే నీటి చౌర్యం జరగకుండా అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 90 వేల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు అందించే గుండ్లకమ్మ నదిపై మల్లవరం డ్యాం గేట్లు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. డ్యాంలో మత్స్య సంపదపై ఆధారపడి వేట సాగిస్తున్న రెండువేల మంది వీధిన పడ్డారని చెప్పారు. వర్షాలకు వరద నీరు వచ్చేలోగా గేట్లు ఏర్పాటు చేసి గుండ్లకమ్మకు పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. బాపట్ల జిల్లాలో గనులు, ఆక్వా, టెక్స్ టైల్స్ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు నందిస్తుందన్నారు. తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తూ... నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నిర్వీర్యం అవుతున్న వ్యవస్థలను జీవంతో నింపడానికి యంత్రాంగం కలిసి పనిచేయాలని మంత్రి రవికుమార్ సూచించారు. ఇసుక సమస్య లేకుండా ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఈ విధానం పక్కదారి పట్టకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని తిమ్మాయపాలెం, రామాయపాలెం, దర్శి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి కింద జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు అరికట్టాలని కోరారు. తాగునీటి చెరువులలో అక్రమంగా ఇసుక తవ్వకాలతో ప్రమాదం పొంచి ఉందని తెలిసినప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. పబ్లిక్ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కాల్వల కట్టలు దెబ్బతింటుంటే అధికారులు పట్టించుకోలేదని, తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. గుండ్లకమ్మ నది, సింగరకొండ చెరువులో బినామి వేటగాళ్లను నియంత్రించాలన్నారు. సిపిడబ్ల్యు స్కీములు అధ్వానంగా ఉన్నాయని, గుత్తేదారులకు కోసం టెండర్లు పిలిచి పనులు చేపించే విధానం మానుకోవాలని అధికారులను హెచ్చరించారు. జిల్లాలో ఒక్క స్కీము సరిగా పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలలో ఫిల్టర్లు మార్చకపోవడంతో నీరు శుద్ధి కావడం లేదని, నాణ్యతలేక కలుషిత నీరు వస్తుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయంతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ ప్రక్రియ తొలిరోజు 97% పురోగతి సాధించిందన్నారు. బాపట్ల జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించేలా జిల్లా అధికారులంతా కలిసికట్టుగా పనిచేయాలని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా బాపట్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నిజాంపట్నంలోని ఆక్వా పార్క్ నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలగించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వా రంగం మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీరు విడుదల గాకముందే తూటి కాడ, పూడికతీత, కాల్వల గట్లు బలోపేతం, మరమ్మత్తు పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. కాల్వలపై సరిగా గేట్లు లేవని, లస్కర్లు లేని విషయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. తాగునీటి చెరువులలో పనులు ముందస్తు ప్రణాళికతో తొలగించాలన్నారు. తాగునీటి చెరువులలో పనులు ముందస్తు ప్రణాళికతో తొలగించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు కింద స్థాయి వరకు తీసుకువెళ్లాలన్నారు. ఇచ్చిన హామీలను తక్షణమే అమలులోకి తెచ్చారని ప్రశంసించారు. పింఛన్ లు రూ.4 వేలకు పెంచిన ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను వెనువెంటనే రద్దు చేసినట్లు వివరించారు. త్వరలో ప్రజలందరికీ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామన్నారు. పేదవాడు కడుపునిండా తినటానికి ఆగస్ట్ నెలలో 183 అన్నా క్యాంటీలను ప్రారంభిస్తున్నాం, మండల స్థాయిలోనూ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. యువతకు మంచి భవిష్యత్తు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ సెన్సెస్ ను చేపట్టబోతున్నామని తెలిపారు. ప్రజల ఇబ్బందులు తొలగించాలని, గ్రీవెన్స్ సెల్ లో వచ్చిన అర్జీలకు అధికారులు స్పందించి తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. ఇందుకోసం అధికారులంతా టీం వర్క్ చేస్తే మంచి ఫలితం వస్తుందన్నారు. వైద్యశాఖపై ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రజల కోసం అందరికీ అందుబాటులో ఉంటాం, ఏ సమస్యలున్నా మా దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలోని సమస్యలన్నిటిని ఆరోగ్యకరమైన వాతావరణంలో పరిష్కరించుకుందామని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. లోటు పూడ్చుకునేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు కల్పిస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రాథమిక విద్యా, వైద్య, పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఆ దిశగా అధికారులు దృష్టి సారించాలన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎంతో సహకరిస్తున్న నేపథ్యంలో బాపట్ల అభివృద్ధిలోకి వస్తుందన్నారు. వ్యవసాయం, ఆక్వా రంగాలపై ఆధారపడిన బాపట్ల జిల్లాను అగ్రగామిగా తీసుకు వెళ్లడానికి అధికారులు, ప్రజాప్రతినిధులంతా సహకరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 15.86 లక్షల జనాభా కలిగిన బాపట్లకు పారిశ్రామిక, పర్యాటక రంగాలలో అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. కృష్ణ, గుండ్లకమ్మ నది జలాలపై బాపట్ల ఆధారపడి ఉందన్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం జల వనరులు తక్కువగా ఉండడంతో పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీటి విడుదలకు ఎదురుచూస్తున్నామన్నారు. 29.84 టీఎంసీల నీరు అవసరమని ప్రభుత్వానికి నివేదించామన్నారు. కాల్వల మరమ్మతుల కొరకు 126 పనులకు రూ.10.2 కోట్ల నిధులతో ప్రతిపాదనలు పంపమన్నారు. కాల్వలలో తూటికాడ, పూడికతీత పనులు చేపడతామన్నారు. ఎన్నికల కొరకు వచ్చాం, తిరిగి వెళ్ళిపోతామనే ఉద్దేశంతో పనిచేయకపోతే కుదరదని అధికారులను హెచ్చరించారు. మంచినీటి ట్యాంకులలో నీటిమట్టం తగ్గిందని, పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీరు విడుదలైతే అన్నిటిలో నింపుతామన్నారు. ఇందుకోసం ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యసాధనకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. బాపట్ల జిల్లాలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి సమస్య పూర్తిగా అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఉక్కు పాదం మోపామన్నారు. ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నామన్నారు. బాపట్ల చీరాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బాపట్ల జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెరగాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చెప్పారు. ప్రభుత్వానికి అనుగుణంగా యంత్రాంగం పనిచేయాలన్నారు. ప్రభుత్వ వ్యవస్థను సక్రమంగా నడిపించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పారదర్శకత పాటించాలని, చిత్తశుద్ధితో పనిచేస్తే జిల్లా పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. పల్లెకోన, రాజోలులో అడ్డగోలుగా ఆక్వా చెరువులు తవ్వారని, ఫార్మింగ్ సంఘాల పేరుతో రుణాలు దోచుకున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. తక్షణమే విచారించాలన్నారు. కొల్లూరులో ఇటుక రాయి బట్టీల కొరకు జరుగుతున్న అక్రమ తవ్వకాలను అరికట్టాలన్నారు. కొల్లూరులో వ్యవసాయంపై ఆధారపడిన బాపట్లలో సాగు నీటి కాలువలు అద్వానంగా ఉన్నాయన్నారు. మరమ్మతు పనులలో గుత్తేదారులు అధిక ధరలు వేసి దోచుకోవాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల కోసం వచ్చామంటూ సక్రమంగా పనిచేయకుండా ఉదాసీనంగా అధికారులు ఉండడం మంచి పద్ధతి కాదన్నారు. మండల స్థాయిలో అధికారులు పద్ధతి మార్చుకోవాలన్నారు. అధికారులంతా బాధ్యతతో పనిచేయండి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. జిల్లా అభివృద్ధిలో అధికారులంతా భాగస్వామ్యం కావాలని, స్ఫూర్తితో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని గుర్తించి లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, అప్పుడే ప్రజలు సంతోషిస్తారన్నారు. రైతు బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. కృష్ణ పశ్చిమ డెల్టా, సాగర్ కాల్వలని నిర్వహణ పర్యవేక్షణ లేక పూడకతీత పెరిగి, కాల్వ గట్లు దెబ్బతిన్నాయన్నారు. కాల్వపై గేట్లు, లస్కర్లు లేక అద్వానంగా ఉన్నాయన్నారు. వర్షాకాలంలో మిర్చి పంటను కాపాడుకోవడానికి రైతులకు టార్పాలిన్ పట్టలు ఇప్పించాలన్నారు. బిందు తుంపర సేద్యానికి సంబంధించిన పథకాలలో లక్ష్యాలు మరింత పెంచి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జల వనరులను సంరక్షించాలన్నారు. బాపట్లను అత్యుత్తమ జిల్లాగా అభివృద్ధి చేయడానికి అధికారులంతా సహకరించాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలకు అంతామంచి జరుగుతుందన్నారు. బాపట్లలో గంజాయి వినియోగం నియంత్రించాలన్నారు. యువత గంజాయికి బానిస గాకుండా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సమస్యపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికమై మృతి చెందుతున్నారని, ప్రమాదాలు, మరణాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. కృపా నగర్, దేవాయిపేట ప్రాంతంలో కాలువలు ఆక్రమణకు గురైందని మంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో బోట్లు నిలుపుకొని పరిస్థితి లేదని, తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కాల్వపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. బాపట్లలోని పలు ప్రాంతాలలో ఇసుక అక్రమ తవ్వకాలు అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వర రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు కథనంపై స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల

నిలవకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. స్పందించిన ఒంగోలు ఎమెల్యే దామచర్ల జనార్ధన్కు, అధికారులకు, కథనం ప్రచురించిన షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రతినిధికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.






## మాగుంట తనయుడికి సమస్యలు వివరించిన టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10) ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు మాగుంట రాఘవరెడ్డి బుధవారం పొదిలికి వచ్చారు. ఈ సందర్భంగా పొదిలి తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఇమాంసా, డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, బుచ్చిబాబు కలిసి పొదిలి ట్రాఫిక్, కర్నూల్ రోడ్డు డ్రైనేజీ కాలువ సమస్యలు రాఘవరెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే తాటిపర్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10) ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలెక్టర్ కార్యాలయంలో బుధవారం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ సమస్యలపై ఆయన కలెక్టర్‌తో చర్చించారు.

## మంత్రి ఆనం పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన బూధల్ల





(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 10) రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేజర్ల గ్రామ పంచాయతీలో సొసైటీ అధ్యక్షులు బూధల్ల వీర రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుండాల విజయ భాస్కర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య , ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పువ్వాడీ శ్రీనివాసులు, టిడిపి పార్టీ దళిత నాయకులు సోమవరపు హజరత్ , టిడిపి పార్టీ బూత్ కన్వీనర్ ఎర్రబెల్లి బాబు, బి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొమరోలు మండల యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 10) బుధవారం కొమరోలు మండలం నందు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వం, కాకినాడలో జరుగబోతున్న యాభై సంవత్సరాల స్వర్ణోత్సవ కార్యక్రమాల గురించి క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కొమరోలు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.బాలయ్య సిహెచ్ వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కొమరోలు మండలంలో పనిచేస్తున్న ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఈ క్యాంపెయిన్‌కు సహకరించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. అల్లినగరం ఉన్నత పాఠశాల సర్వాంగ సుందరంగా పరిసరాల పరిశుభ్రతతో చాలా చక్కగా నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామిని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యు టీఎఫ్ నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎల్లంపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఎర్రబోయిన వెంకటేశ్వర రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, సుజాత చంద్రమోహన్, ప్రకాశరావు, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10) ప్రముఖ ఎముకలు, కీళ్లు, నరములు, కీళ్ళ మార్పిడి స్పెషలిస్ట్ డాక్టర్ చాపల వంశీ కృష్ణ సహకారంతో శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ రోజు రక్తదాన శిబిరం జరిగింది. మొదటి నుండి ఆదరించి, ప్రోత్సాహం అందించిన ప్రజలు, శ్రేయోభిలాషులు, అభిమానులకు కృతజ్ఞతలు చెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ రక్త దాన శిబిరం నిర్వహించినట్లు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీ కృష్ణ అన్నారు. అనంతరం ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఆధునికీకరించిన కేజువాలిటీ ఎమర్జెన్సీ వార్డు, ల్యాబొరేటరీ, ఫిజియోథెరపీ, కాన్ఫరెన్స్ హాల్‌ను డాక్టర్ వంశీ కృష్ణ మిత్ర బృందం, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ భాషా, ఒంగోలు రెడ్ క్రాస్ చైర్మన్ మంటెస్సోరీ ప్రకాష్ బాబు, చాపల శ్రీనివాసులు, వర్మ గ్రాండ్ రెస్టారెంట్ వల్లభుని రంగా రావు, ప్రజా గాయకుడు, చైతన్య స్వర భారతి అధ్యక్షుడు నూకతోటి శరత్, ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ల సుబ్బారావు, ముస్లిం హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ సయ్యద్ ఇస్మాయిల్, మెడికల్ రిప్రజెంటేటివ్ అసోషియేషన్ సభ్యులు సురేంద్ర, కృష్ణ మోహన్, తదితరులు ప్రారంభించారు. శ్రీరామ్ హాస్పిటల్ ఆవరణలో ఈ రోజు ఉదయం జరిగిన ఈ రక్త దాన శిబిరాన్ని ముందుగా హాస్పిటల్ అధినేతలు ప్రముఖ హై రిస్క్ ప్రెగ్నెన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారి, కీళ్ళ మార్పిడి స్పెషలిస్ట్ డాక్టర్ చాపల వంశీ కృష్ణ ప్రారంభించగా మొదటగా డాక్టర్ చాపల వంశీ కృష్ణ, చాపల శ్రీనివాసులు రక్త దానం చేశారు. అనంతరం మిగిలిన మల్టీ స్పెషాలిటీ వైద్య బృందం జనరల్, ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ నందలూరు సరయు, ఫిజియోథెరపీ వైద్య నిపుణులు డాక్టర్ పొక్కినగారి ఏడుకొండలు, జనరల్ వైద్యులు డాక్టర్ సౌమిత్ర పల్లవ్, డాక్టర్ చంద్ర మౌళిలు రక్త దానం చేసారు. అనంతరం హాస్పిటల్ సిబ్బంది, ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకి అందించారు. ఈ శిబిరంలో పాల్గొన్న రక్తదాతలను డాక్టర్ శాంత కుమారి, డాక్టర్ వంశీ కృష్ణ దంపతులు జ్ఞాపికలతో సత్కరించి శ్రీరామ్ ఆరోగ్య రక్ష హెల్త్ కార్డ్ లను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీరామ్ హాస్పిటల్ వైద్యులు ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ నాగిడి కుమార్ వర్మ, జనరల్, లేపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ఎండ్లూరి జెరూష జాస్మిన్, చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ నడికట్టు మౌనికరెడ్డి, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కుట్టుబోయిన వెంకటేష్, ఎన్ చిరంజీవి, బి చిరంజీవి, శ్యామ్ కుమార్, సురేష్, సిబ్బంది రిఫ్రిజిరేటర్స్, ఎసి టెక్నీషియన్స్ అసోషియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ జానీ, సభ్యులు, కరీముల్లా, ఒంగోలు విజన్ లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, శివ శంకర్, రెడ్ క్రాస్ సభ్యులు, వివిధ సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పురోభివృద్ధికి తగిన తోడ్పాటు అందించాలి

### కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాను కలిసిన బీజేపీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు రాయపాటి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10) ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ తరపున ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు రాయపాటి అజయ్ కుమార్, ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ ఐ.సీతారామయ్య మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాని వారి కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. అదే విధంగా జిల్లా పురోభివృద్ధికి తగిన తోడ్పాటు అందించాలని కోరారు. అదేవిధంగా ఒంగోలు నగరంలోని తాగునీటి సమస్య, వానాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ పటిష్టత గురించి, స్వచ్ఛమైన సురక్షత నీరు ప్రజలకు ప్రజలకు అందించాలన్నారు. ఇలా గత వైసిపి ప్రభుత్వం పాలనలో గాడి తప్పిన అన్ని వ్యవస్థలను సరి చేయాలని, వాన కాలంలో వచ్చే వరదలు పట్ల అప్రమత్తంగా ఉండి ఇరిగేషన్ ప్రాజెక్టులకు పటిష్ట భద్రత కల్పించాలని రిప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రకాశం జిల్లా పరిధిలో మీ యొక్క ఆధ్వర్యంలో అమలవుతున్న ఎన్డీఏ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పథకాల పేర్లు మరియు కేంద్ర ప్రభుత్వం వాటా ప్రజలకు తెలియజేయాలని, ఒంగోలు ప్రకాశం జిల్లాలో నీటి సమస్య అనేది లేకుండా చూడాలని, ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో అప్రమత్తంగా ఉండాలని, డ్రైనేజీ వ్యవస్థను, తాగునీరు పైప్ లైన్ లీకేజీలు కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ వ్యవస్థలను అప్రమత్తం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాల ద్వారా పేద బడుగు బలహీన వర్గాలు లబ్ధి పొందుతున్నారు. ప్రకాశం జిల్లా పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు కూడా ప్రజలకు అర్థమయ్యే విధంగా అంటే కేంద్ర ప్రభుత్వం యొక్క పథకం పేరు, కేంద్ర ప్రభుత్వం యొక్క వాటా ఎంత అనే విషయాన్ని వారికి లబ్ధి కూచే సమయంలో పత్రిక ముఖంగా తెలియజేయాలని కోరారు. 2014 - 19 మధ్య కాలంలో ఒంగోలు ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల జనార్ధన్ 2615 కోట్ల నిధులు తోటి ఎన్నో అభివృద్ధి , పలు సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ముఖ్యంగా ఒంగోలు ప్రాంత వాసుల కోసం తాగునీరు కొరతను తీర్చే దానికోసం కేంద్ర ప్రభుత్వ యొక్క సహకారంతో అమృత్ పథకంలో భాగంగా 150 కోట్ల పైన నిధులు తీసుకొని వచ్చి గుండ్లకమ్మ నుంచి ఒంగోలు వరకు ఒక పైప్ లైన్ వేసి ఒంగోలులో తాగునీటి సమస్య లేకుండా చేయాలని 2019 ఎలక్షన్స్ లోగా 80 శాతం మేర పని పూర్తిచేస్తే, గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరించడం వలన ఐదేళ్లలో మిగతా 20% కూడా పూర్తి చేయలేకపోయిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఒంగోలులో తాగునీరు కొరత ఏర్పడిందన్నారు. ఇప్పుడు మళ్లీ పేద ప్రజల ప్రభుత్వం ఎన్డీఏ ( టిడిపి బిజెపి జనసేన పార్టీల) కూటమి ప్రభుత్వం విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు రథసారద్యంలో ముందుకెళ్తున్న సందర్భంగా గుండ్లకమ్మ నుంచి ఒంగోలు వరకు వేసినటువంటి మిగతా 20 శాతం వాటర్ పైప్ లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఏదైనా ఒక ప్రాజెక్టు ప్రారంభించడం ఎంత ముఖ్యమో దాని మెయింటెనెన్స్ కూడా అంతే ముఖ్యమన్నారు.

మెయింటెనెన్స్ అనేది సరిగా లేకపోతే ఆ ప్రాజెక్టు పై పెట్టిన ప్రజల డబ్బులు వృధా అయిపోతాయి, ప్రజలకు తాగునీరు, రైతన్నకు సాగునీరు అందకుండా పోయే పరిస్థితి ఉందన్నారు. ఉదాహరణకు ఉమ్మడి ప్రకాశం జిల్లా గుండ్లకమ్మ ప్రాజెక్టు సరైన మెయింటెనెన్స్ లేక, వరద కారణంగా గేట్లు కొట్టుకుపోయాయి, నీళ్లు వృధాగా సముద్రంలో కలిసిపోయాయన్నారు. "అందువలన జిల్లాలో ఉన్న మొత్తం ఇరిగేషన్ ప్రాజెక్టుల (గుండ్లకమ్మ ప్రాజెక్టు, వెలుగొండ ప్రాజెక్టు, రామతీర్థం రిజర్వాయర్ మొదలగున్నవి)పై ఒకసారి దృష్టి పెట్టి లీకేజీలు ఎక్కడైనా ఉన్నాయేమో ముందస్తుగా పరీక్షిస్తే వరద నీరు సరిగ్గా ఉపయోగించుకోవచ్చు, ప్రజాధనం వృథా కాకుండా ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌ను అలర్ట్ చేయాలని కోరారు. తాగునీరు పైప్ లైన్ లీకేజీల వలన మురుగు నీరు కలవకుండా ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత నీరు అందించాలని, మురికి కాలవలలోని నీళ్లు రోడ్లమీద పారకుండా ఎస్సీ కాలనీలలో మురుగునీరు ఇళ్ల మధ్య నిల్వ లేకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసే విధంగా ప్రకాశం జిల్లా పరిధిలో, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌ని అప్రమత్తం చేయాలని కోరారు.

# బాలిక మిస్సింగ్ కేసును ఎఫ్ఐఆర్ కట్టి త్వరితగతిన చేధించండి

### బుచ్చి సిఐకి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి ఫోన్



(షణ్ముఖ వెలుగు, కోవూరు, జులై 10) బుచ్చి కొత్త బస్టాండ్ వద్ద గల శివాలయ ఎదురుగా చిన్నపాటి వ్యాపారం నడుపుకుంటున్న మహిళ నాగ నిర్మల తన కూతుర్ని మంగళవారం తెల్లవారుజామున రెండు గంటలకు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి నుంచి లాకెళ్ళారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ జనసేన పార్టీని ఆశ్రయించడంతో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మంగళవారం సందర్శించి పోలీస్ స్టేషన్లో సిఐతో మాట్లాడి కేసును ఎఫైర్ కట్టించి త్వరితగతిన మిస్సయిన బాలికను ప్రతిఘటన పట్టించాలని కోరారు. బాలిక తల్లిదండ్రులు విచారించి విచారించగా ఫిర్యాదు మాత్రమే ఇచ్చారని కేసు కట్టమని తెలపలేదని వెంటనే కేసు కట్టి విచారణ చేపట్టి బాలికను పట్టుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ మగదిక్కు లేని ఇద్దరు మహిళలు తమ బిడ్డను తెల్లవారుజామున ఇంటికి ఇంటి నుంచి అపహరించకపోయారని పోలీసులకు తెలిపే రెండు రోజులైనా ఆచూకీ లేదని జనసేన పార్టీని ఆశ్రయించారు. బాలిక మిస్సింగ్ కేసు ఆషామాషీగా చూడడం తప్పు, మేజర్ కదా మరో రెండు రోజుల్లో తిరిగి వస్తుందని ఎవరో అధికారులు తెలపడం హేయమైన చర్య అన్నారు. సీఐ వెంటనే స్పందించి కేసు కట్టి విచారణ చేపడతానని హామీ ఇచ్చారు. ఆడబిడ్డకి ఆపద అని తెలిపిన తక్షణమే స్పందించి సిఐకి కేసును ఛేదించమని కోరిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. వీలైనంత త్వరగా బాలికను తల్లిదండ్రులకు అప్పగించే వరకు కూడా జనసేన పార్టీ తరపున మద్దతుగా నిలుస్తామని తెలిపారు.

## విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలి

### తెలుగుదేశం పార్టీ ప్రత్యేక హోదా సాధించాలి

### రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10) విభజన చట్టంలోని హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఎన్డీఏ భాగస్వామ్యంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రత్యేక హోదా సాధించాలని, ఆ దిశగా ఆలోచన చేయాలన్నారు. నగరంలోని విఐపి రోడ్డులోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ మా హయాంలో ఇసుక అవినీతి ఎక్కడ జరగలేదని, మేము తీసుకొచ్చిన ఇసుక పాలసీ వల్ల ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఉచిత ఇసుక ఇస్తానంటే మంచిదేనని, కానీ ఉచిత ఇసుక అంటూనే టన్నుకు డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారో వారే సమాధానం చెప్పాలన్నారు. రెండు రాష్ట్రల ముఖ్యమంత్రులు కూర్చుకొని మాట్లాడుకోవడం ద్వారా రాష్టాల సమస్యలు పరిష్కారం కావచ్చుని అన్నిటికంటే ముందు ప్రత్యేక హోదా సాధిస్తే విభజన హామీలు అని పరిష్కారం అవుతాయన్నారు. టిడిఆర్ బాండ్లల విషయంలో మా ప్రభుత్వం ఎక్కడ అవినీతికి పాల్పడలేదని, విచారణ చేసుకోవచ్చని కోరారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మా పార్టీ అధ్యక్షులు అని, అయన ఎమ్మెల్యే పదవికి ఎందుకు రాజీనామా చేస్తారని ప్రశ్నించారు.

## ఆదురుపల్లిలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఆత్మకూరు, జులై 10) మండలంలోని ఆదురుపల్లిలో టిడిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బాణా సంచా పేల్చి కేక్ కటింగ్ నిర్వహించి స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆనం రామనారాయణరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీర్ల వెంకటయ్య, నాశన పెంచలయ్య, చెన్నంశెట్టి అంకయ్య, వై రవి, చవల జనార్ధన్, పఠాన్ షానవాజ్, బి శివయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆనం అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# మనమంతా ఐదేళ్లు కష్టపడి పనిచేద్దాం

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చుకుందాం

## కార్యకర్తల్లో భరోసా నింపిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 10)**

ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం బుధవారం ఆత్మకూరు పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మేరిగ మురళి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజా పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని..నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తల్లో భరోసా నింపుతుందన్నారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని..పార్టీ అధికారంలోకి రాలేదని కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడవద్దని సూచించారు . కార్యకర్తలు అందరూ సమిష్టిగా కష్టపడి పనిచేస్తే ఐదు సంవత్సరాల్లో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావచ్చని కార్యకర్తలకు భరోసానిచ్చారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కమిట్మెంట్ ఉన్న నాయకుడని.. ఎంత కష్టం వచ్చినా ప్రజలకు , కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని తెలిపారు. కార్యకర్తలకు ..పార్టీ అండగా ఉంటూ జిల్లా కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేసి కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే నిరసన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరసన

## ధర్నాలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి

### కే ఉమామహేశ్వరరావు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**

స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జాతీయ కోరికల డిమాండ్స్ దే సందర్భంగా దేశవ్యాప్తంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులు, కార్మికులు సమస్యల పైన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర అధ్యక్షులు సిహెచ్ రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వర మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికు చట్టాలు లేబర్ కోడులుగా మార్చి నిరసన చేసే కార్యక్రమం అనుకూలంగా మార్చే చట్టాలను చేస్తున్నారు. బిజెపి పదేళ్ల కాలంలో ప్రభుత్వ సంస్థల ఆస్తుల్ని అదాని,అంబానీకు ఊడిగం చేసే పద్ధతిలో ఎవరిస్తున్నారు. కార్మికులకు నేటికీ కనీస వేతనం 26,000 ఇంప్లిమెంట్ చేయలేదు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగం కార్మికులు సమస్యలు పరిష్కరించడంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ ఆపాలని. నూతన పెన్షన్ ఇవ్వాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నష్టధాయంగా ఉన్నాయని అన్నారు యావత్ కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు వెంటనే ఇవ్వాలని,స్కీమ్ వర్కర్స్ ని ఉద్యోగ గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ నగర ఉపాధ్యక్షులు జి రమేష్ దామా శ్రీనివాసులు ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు దాసర రమేష్, తంబి శ్రీనివాసులు మున్సిపాలిటీ యూనియన్ నాయకులు కొర్లపాటి శ్రీనివాసరావు,యు రత్నకుమారి,టీ విజయ, బి దివ్య, కె వంశీ, ఆర్ శ్రీనివాసరావు, ఎం బాబు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎస్‌డి హుస్సేన్, పి సుబ్బారావు, బావన్నారాయణ, అంగనవాడి యూనియన్ నాయకులు ప్రశాంత్ కుమారి, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు కృష్ణమోహన్, బి సురేంద్ర, ఆర్టీసీ జిల్లా అధ్యక్షులు బివి రావు నాయకులు డి కొండలు, పెన్షనర్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏవి పుల్లారావు, పెన్షనర్ నాయకులు శేషయ్య, టి నరసయ్య, పివిఆర్ సుబ్బారావు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# కోర్టు ఉత్తర్వులు వెంటనే అమలు చేయాలి

## ఏబీఎం ఆస్తుల డైరెక్టర్ జే దేవానందం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 10)**

ఎబిఎం హై స్కూల్‌కు సంబంధించిన అన్యాక్రాంతమైన వందల కోట్ల రూపాయలు విలువ చేసే భూముల్లో ఆక్రమణలు తొలగించాలని మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవానందం డిమాండ్ చేశారు. సోమవారం మార్కాపురం పట్టణంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో పాల్గొని, కలెక్టర్ తమీన్ ఆన్సరియా, ను కలిసి వినతిపత్రం సమర్పించామని, తెలియజేస్తూ,బుధవారం సాయంత్రం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అన్యాక్రాంతమైన ఎబిఎం ఆస్తులను తిరిగి మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్‌కు అప్పగించేలా చర్యలు చేపట్టాలని గౌరవ హైకోర్టు ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని కోరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ను కలిసిన వారిలో ఉప్పలపాటి చిన్న కాశయ్య, జడ్డా పీటర్, పులికూరి ఆంద్రూస్, పి సామ్యూల్, ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# త్రిబుల్ ఐటీలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోండి

## ఆర్ఎస్‌యూ డిమాండ్







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)**

ఒంగోలు పట్టణంలో ఉన్న త్రిబుల్ఐటీలో అధికారుల పర్యవేక్షణలో లోపం వల్ల విద్యార్థులు క్రమశిక్షణ తప్పి చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని క్యాంపస్‌లోనే మత్తు పదార్థాలతో పాటు అనేకమైన అసాంఘిక కార్యక్రమాలు బహిరంగనే జరుగుతున్నాయని వీటన్నిటికీ ప్రధాన కారణం అధికారాల్లో పర్యవేక్షణ లోపం భద్రత లేకపోవడం అని విమర్శించారు. అధికారులు జోక్యం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కేర్ పర్యవేక్షణ లోపం వలన విద్యార్థులు ఎక్కడ చూసినా సిగరెట్ ప్యాకెట్స్ , మద్యం బాటిల్స్ దర్శనం కొత్తగా ఓటింగ్ పర్మిషన్లు ఇవ్వడం ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో ఉన్నాయన్నారు. లోపాలు ఇలా చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్న విద్యార్థులు జీవితాలు కాపాడాలని రేవల్యూషనరి విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈదుపల్లి నాగరాజు, జిల్లా కార్యదర్శి అవినాష్ డిమాండ్ చేశారు.

# దత్తక్షేత్రంను ధారాదత్తం చేసిన రెవెన్యూ శాఖ

## ఖాళీ స్థలాలను పరిశీలించిన ఆర్డిఓ, తహశీల్దార్

## ఆక్రమణల పై వీఆర్వోలను నిలదీసిన ఆర్డీవో

## ఆక్రమణదారులకు నోటీసుల జారీకి ఆదేశాలు









**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జులై 10)**

మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ "దత్తక్షేత్రం" కాలనీలో ఖాళీ స్థలాలను రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు దారాదత్తం చేశారు. కాలనీలో ఆక్రమణలపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు అందిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం దత్తక్షేత్ర కాలనీలో చీరాల ఆర్డీవో జి సూర్యనారాయణరెడ్డి, వేటపాలెం తహసీల్దారు కృష్ణ కాంత్, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి ముసలయ్యలు లేఔట్ ప్రకారం ఖాళీ స్థలాలను పరిశీలించారు. రోడ్డు మార్జిన్, ఖాళీ స్థలాలలో ఉన్న నిర్మాణాలను పరిశీలించి సదరు నిర్మాణాలకు రెవిన్యూ రికార్డుల గురించి స్థానిక విఆర్‌ఓను నిలదీశారు. ఆర్డీవో అడుగుతున్న విషయాలకు సమాధానం చెప్పలేక విఆర్‌ఓ నీళ్లు నమిలారు. కాలనీలో సామాజిక అవసరాల కోసం రోడ్డు మార్జిన్ వద్ద వదిలి వేసిన ఖాళీ స్థలాలకు రెవెన్యూ రికార్డుల ప్రకారం ఏ విధమైన పొజిషన్ లో ఉన్నవో తక్షణమే నివేదిక ఇవ్వాలని, గతంలో రిటైర్డ్ అయిన తహాశీల్దార్లు ఏ ప్రొవిజన్ ప్రకారం స్థలాలను కేటాయించారనే విషయమై పూర్తి నివేదిక ఇవ్వాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. తానాకాలనీ – కొత్తపాలెం రహదారి ఆక్రమణకు గురైన విషయాన్ని గమనించిన ఆర్డీవో ఈ విషయాన్ని ఎందుకు గుర్తించలేదని స్థానిక విఆర్‌ఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రొంపేరు కరకట్ట వద్ద ఆక్రమణకు గురైన భూములను పరిశీలించి సదరు భూముల తాలూకు పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు.

### ఆర్డీఓకి స్థానిక మహిళల విన్నపం

ఖాళీ భూముల పరిశీలన చేస్తున్న సమయంలో స్థానిక మహిళలు ఇంటి స్థలాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నామంటూ, ఖాళీగా ఉన్న స్థలాల్లో ఇంటి స్థలం కేటాయిస్తే మా కుటుంబాలు బాగుపడతాయని ఆర్డిఓ అభ్యర్థించారు. విచారణ పూర్తయిన తర్వాత ఇంటి స్థలం లేని వారికి కచ్చితంగా ఇంటి స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామని ఆర్డీవో తెలిపారు.

### దత్తక్షేత్రం కాలనీ గురించి...

వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయితీ దత్తక్షేత్రం కాలనీలో లేఅవుట్ ప్రకారం ఒకటిన్నర సెంటు ప్రకారం 202 మందికి ఇంటి స్థలం మంజూరు చేసి పొజిషన్ పంపిణీ చేయడంతోపాటు, గృహ నిర్మాణానికి ప్రభుత్వ ఋణం పొందే విధంగా సౌకర్యం కల్పించారు. ప్రస్తుతం సుమారు 100 కు పైగా కుటుంబాలు దత్తక్షేత్రం కాలనీ నందు నివసిస్తున్నారు. కాలనీ అంతర్గత రోడ్ల నిర్మాణంలో భాగంగా పలు చోట్ల సామాజిక అవసరాల నిమిత్తం లేఅవుట్‌లో ఖాళీ స్థలములు వదిలివేయడం జరిగింది. సదరు ఖాళీ స్థలంలో కొంతభాగం రూడ్ సెట్ సంస్థ వారికి కేటాయించినా సదరు సంస్థ ప్రకాశం జిల్లా ఒంగోలుకు తరలిపోవడంతో, ఖాళీస్థలమును మరియు ఇతర స్థలాలను గతంలో తహశీల్దార్‌గా యం.లింగమహేశ్వరరావు పనిచేసి పదవీకాల ముగుస్తున్న సమయంలో ఒక వివాదం కేంద్రంగా జరిగిన పంచాయితీలో భాగంగా, అప్పటి చల్లారెడ్డిపాలెం వీఆర్‌ఓకు తలెత్తిన ఘర్షణ విషయమై 12లక్షల రూపాయలు కూడా ముట్ట జెప్పి, తప్పుడు పద్ధతుల్లో ప్రవేట్ వ్యక్తికి మిగిలిన ఖాళీ భూములను దారాదత్తం చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పందిళ్ళపల్లికి అప్పటి చీరాల శాసనసభ్యుడు చీరాలలో నివాసం ఉంటున్న అతని అనుచరులకు ఇష్టం వచ్చినట్లు రెవెన్యూ అధికారులు ప్లాట్స్ కేటాయించిగా, వారు సదరు ప్లాట్స్ ను చట్టవిరుద్ధంగా అమ్ముకుని మరలా ప్రభుత్వ ఇంటిస్థలం పొందడం జరిగిందని రెవెన్యూ అధికారులపై ఆరోపణలు వున్నాయి.

### భూ కబ్జాలను ప్రోత్సహించిన వీఆర్‌ఓ

దత్తక్షేత్రం కాలనీలో 202 ప్లాట్ ప్రక్కన జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఆర్డివోకు చరవాణి ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు స్పందించలేదు. స్థానిక విఆర్‌ఓ అమూల్య భూ కబ్జాలను ప్రోత్సహించారని తీవ్ర ఆరోపణలు వ్యక్తం వుతున్నాయి. గత ఫిబ్రవరి నెలలో కూడా రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి ఇంటి స్థలాలు కేటాయించడంపై మీడియాలో పెద్దఎత్తున వార్తా కథనాలు ప్రచురితం అయ్యాయి. సదరు ఆరోపణలపై నామమాత్రపు విచారణ జరిపి రాజకీయ వత్తిడి కారణంగా బుట్టదాఖలు చేశారు. దత్తక్షేత్రం కాలనీలో ఖాళీ స్థలములలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్ళి అక్రమ నిర్మాణాలను సకాలంలో అడ్డుకోవడంలో విఆర్‌ఓ అమూల్య పూర్తిగా విఫలం అయ్యారు. అందుకు ప్రధాన కారణం అవినీతికి పాల్పడి అక్రమార్కులకు ఆమె సహకరించడమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్డీవో విచారణా సమయంలో అక్రమ నిర్మాణాల విషయమై అధికారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వకుండా దాటవేత ధోరణితో వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### ఫిర్యాదుదారుడు ఏమన్నారంటే...

కాలనీలో యావత్తు 202 ప్లాట్స్ లబ్దిదారుల జాబితాను సమగ్రంగా తనికీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా ఖాళీ స్థలములు పొందిన వారిని, చట్టవిరుద్ధంగా ఖాళి స్థలములు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాలనీ నందు నివసిస్తున్న100 కుటుంబాల పిల్లలకు ఆటస్థలం, కమ్యూనిటీ హాలుకు కేటాయింపుకు, రోడ్లు నిర్మాణానికి తగు చర్యలు చేపట్టడంతోపాటు ఈ వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన సంబంధిత అధికారులపై, వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ ఎన్ నాగార్జున అధికారులను కోరారు.

# బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 10)**

ఒంగోలులోని అంబేద్కర్ భవనం పక్కనే ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం ' ఆనంద నిలయా'న్ని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లోని వసతులను పరిశీలించారు. విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా.. లేదా.. అని ఆమె ఆరా తీశారు. మంగళవారం రాత్రి పెట్టాల్సిన భోజనం వివరాలను మెనూలో పరిశీలించిన కలెక్టర్, అదేవిధంగా ఆహారం పెట్టారా అని విద్యార్థినులను అడిగారు. మెనూ ప్రకారమే తమకు ఆహారం పెడుతున్నట్లు వారు బదులిచ్చారు. తాగునీటి విషయంపై కలెక్టర్ ఆరా తీయగా, మున్సిపల్ వాటర్‌ను కాచి అందిస్తున్నారని, బబుల్స్ తోనూ మినరల్ వాటర్ తెచ్చి ఇస్తున్నారని విద్యార్థినులు చెప్పారు. హాస్టల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ప్రశ్నించగా.. డ్రైనేజీ నీళ్లు బయటకు పోవటంలో కొంత ఇబ్బంది ఉందని విద్యార్థినులు చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వారికి ఆమె హామీ ఇచ్చారు.

# వ్యాధి నిరోధక టీకాలు వేయించండి

## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 10)

నియమిత సమయంలో క్రమం తప్పకుండా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్ అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది పిల్లలకు వేయుచున్న వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు వేయించడంతోపాటు పిల్లలకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని తల్లులకు సూచించారు. తల్లిపాలు తాగించడం ద్వారా పిల్లలు ఆరోగ్య వంతులు అవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ కె లక్ష్మి అంగన్వాడీ టీచర్ శాశిదా బేగం, ఆశాకార్య కర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సమస్యల పరిష్కారానికే ఏపి జేఏసి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)

మహిళల సమస్యల పరిష్కారానికే ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం పని చేస్తుందని అమరావతి జేఏసి రాష్ట్ర మహిళా విభాగం అసోసియేషన్ ఛైర్ పర్సన్ సైకం శివకుమారిరెడ్డి అన్నారు. బుధవారం ఏపి ఆర్ఎస్ఏ ప్రకాశం జిల్లా కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ జెఎసి అమరావతి ప్రకాశం మహిళా విభాగం చైర్ పర్సన్ ఎన్ జయలక్ష్మి, జనరల్ సెక్రటరీ సీహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో జిల్లా ఏపీజేఏసీ అధ్యక్షులు కృష్ణమోహన్, కలెక్టర్ కార్యాలయం అధ్యక్షుడు ఊతకోలు శ్రీనివాసరావు, జిల్లా సెక్రటరీ కందుల వెంకటెశ్వరరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశం నందు జిల్లా స్థాయిలో ఉన్న అన్ని శాఖలను అసోసియేషన్ పరంగా పటిష్టంగా ముందుకు తీసుకుని వెళ్ళడం, సభ్యత్వం నమోదు పరచడం, త్వరలో జరపబోవు మెగా మెడికల్ కాంపు గురించి తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు, ప్రతి శాఖలో మహిళలు పట్ల బహిర్గతమవుతున్న సమస్యల పై చర్చించారు.

# మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని కలసిన మర్రిపూడి మండల దేశం ఎమ్మార్పీఎస్ నాయకులు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 10)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని బుధవారం నాడు మర్రిపూడి మండల తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అమరావతిలోని మంత్రి ఛాంబర్‌లో కలసిన దేశం పార్టీ నాయకులు మంత్రి బాల వీరాంజనేయ స్వామిని సెలవులతో సత్కరించి తమ అభినందనలు తెలిపారు. మంత్రి బాల వీరాంజనేయ స్వామిని కలసిన వారిలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు గురిజాల నాగయ్య, తెలుగుదేశం నాయకులు జిల్లా మాదిగ జర్నలిస్ట్ ల ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, బీసీ సంఘాల నాయకులు కాశాయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

## ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష జేఏసీ డిమాండ్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష జేఏసీ పిలుపుమేరకు మే, జూన్ నెల వేతనాలు సమ్మె కాలపు వేతనం, ఇతర సమస్యలపై భోజన విరామం లో నిరసన చేపట్టారు. మే, జూన్ నెల పెండింగ్ వేతనాలు విడుదల, సమ్మె అగ్రిమెంట్స్ అమలు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిశా ప్రాజెక్టులో పని చేస్తున్న వివిధ విభాగాల ఉద్యోగులకు తక్షణమే మే, జూన్ నెల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది. స్థానిక ఎంఈఓ ఆఫీస్, స్కూల్స్, కేజిబివి, వద్ద నిరళన తెలియచేసారు. సమ్మె కాలం జీతం, సమ్మె అగ్రిమెంట్స్ అమలు, హెచ్ఆర్ పాలసీ అమలకు కమిటీ ఏర్పాటు, అన్నీ విభాగాలకు ఎంటీఎస్ వర్తింపు చేయాలని, నూతన డి.ఎస్.సి లో వెయిటేజీ ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చాలని, గెస్ట్, డైలీ వైట్ సిబ్బందిని వెంటనే రెన్యువల్ చేయాలని, పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, అద్దె సౌకర్యం, గ్రాట్యుటీ కల్పించాలన్నారు. సామజిక భద్రత పథకాలు ఈపీఎఫ్, ఈఎస్ఐలు అమలు చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ, చేయాలని కోరుతూ మధ్యాహ్నం భోజన సమయంలో అభ్యర్థన కార్యక్రమం నిర్వహించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే మినిమం ఆఫ్ టైం స్కిల్ ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. పరస్పర , రిక్వెస్ట్ బదిలీలను వెంటనే చేపట్టాలన్నారు. సకాలంలో వేతనాలు విడుదల కాక ఉద్యోగులు చాలా ఆవేదన చెందుతున్నారు. పై సమస్యలు పరిష్కారం కోసం ఎంఈఓ ఆఫీస్ వద్ద, క్లస్టర్ కాంప్లెక్స్ వద్ద, హై స్కూల్స్, కేజీబీవీలల్లో మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలియ చేశామన్నారు. ఈ ప్రభుత్వం వెంటనే ఇంటి స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు, సమగ్ర శిక్ష జిల్లా కార్యాలపు ఉద్యోగులు, స్టేట్ సెక్రెటరీ జనరల్ కల్యాణి స్టేట్ నాయకులు మహేష్, బాలకృష్ణ,శ్రీదేవి,వినయ్ తదితరులు పాల్గొన్నారు. ప్రధానంగా ప్రతి నెలలో సమయానికి వేతనాలు రాక ఉద్యోగులు తీవ్రమైన పడుతున్నారు. ప్రతి నెల వేతనాలు వచ్చే విధంగా ముందస్తు బడ్జెట్ ను విడుదల చేయాలన్నారు. సమ్మె కాలపు వేతనాలు, సమ్మెలో జరిగిన అగ్రిమెంట్స్ పై గత ప్రభుత్వం ఎలాంటి ముందడుగు వేయలేదు. పూర్తిగా మోసం చేసింది. వెంటనే సమ్మె కాలం జీతం విడుదలకు, ఎంటీఎస్ పాలసీ అమలకు కమిటీ ఏర్పాటు, అగ్రిమెంట్ అమలకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని విభాగాలకు మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలకు చర్యలు తీసుకోవాలని కోరారు. విడుదల కానున్న ఉపాధ్యాయ డిఎస్సీలో అర్హత కలిగిన ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలన్నారు. ఉమ్మడి ఎన్నికల హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.

# కాలువల పై నిర్మించిన ఆక్రమణలను త్వరితగతిన తొలగించాలి

## కమీషనర్ జశ్వంత్ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో కమీషనర్ జశ్వంత్ కుమార్ అవుట్ డోర్ పర్యటనలో శానిటరి సూపర్వైజర్ తో లాయర్ పేట రైతు బజర్, దిబ్బల రోడ్డు రైతు బజారు, కొత్తపట్నం రైతు బజారు తనిఖీ నిర్వహించారు. సదరు తనిఖీలో కొన్ని లోపాలను గుర్తించి ముఖ్యంగా లాయర్ పేటలో గల కాలువల్లో పూడిక తీయించాలని, టౌన్ ప్లానింగ్ సిబ్బంది సహకారముతో కాలువ పై నిర్మించిన ఆక్రమణలను త్వరితగతిన తొలగించి, శానిటరీ సిబ్బందితో కాలువలలో ఉన్న మట్టి, ఇతర వ్యర్థములను తీయించి ఆ ప్రాంతములలో బ్లీచింగ్, సున్నము కలిపి అంటు జాడ్యం వ్యాపించకుండా ఆ ప్రాంతంలో చల్లించవలసినదిగా ఆదేశించారు. అనంతరం సంతపేటలోని బందెల దొడ్డి , ప్రగతి కాలనీ లోని బందెల దొడ్డిని పరిశీలించారు. అనంతరము నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులలో గేదెలను, ఆవులను, దూడలను, ఎద్దులను విచ్చలవిడిగా వదిలివేయుట గుర్తించటం జరిగినది. కావున సంబంధిత పశువుల యజమానులను గుర్తించి నోటీసులను జారీ చేయాలని ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, పాంప్లెట్స్, ఫ్లెక్సీలు, మైకు ద్వారా ఉదృతముగా ప్రచారం చేయాలని సంబంధిత సిబ్బందికి తెలిపారు. పశువులను, ఆవులను, ఎద్దులను , దూడలను రహదారులలో విచవిడిగా వదిలినందువలన ప్రమాదములు సంభవించి ప్రజలకు ఇబ్బంది, ఇతరములు సంభవించినవి. కావున సంబంధిత శానిటరీ విభాగపు మున్సిఫల్ ఆరోగ్య శాఖాధికారి వారికి, శానిటరీ సూపర్వైజర్లుకు, అన్ని సచివాలయముల శానిటేషన్ అండ్ ఇన్విరాన్మెంటల్ సెక్రటరీ , శానిటరీ మేస్త్రీలకు ప్రతి నెలలో చివరి వారం గురువారం రోజున అన్ని పశువులను ప్రగతికాలనీలోని బందెల దొడ్డికి తరలించి వాటికి మేత, నీరు సదుపాయం కల్పించాలని 4వ శానిటరీ ఇన్స్పెక్టరును ఆదేశించియున్నారు. పై విషయాల్లో ఎలాంటి అశ్రద్ధత ను గుర్తిస్తే వారిపై శాఖపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.

# గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకే జలజీవన్ మిషన్

## ఇంటింటికి తాగునీరు సరఫరాని సద్వినియోగం చేసుకోవాలి
## కేంద్ర జలశక్తి అభియాన్ బృందం పిలుపు





(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జులై 10)

గ్రామీణ అభివృద్ధితో పాటు ప్రజలకు ఇంటింటికి శుద్ధ తాగునీరు సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర జలశక్తి అభియాన్ బృందం పిలుపు ఇచ్చింది. బుధవారం ఆమేరకు ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం చింతల పాలెం గ్రామంలో అమృత్ సరోవర్ ట్యాంక్ అభివృద్ధి పనులను ఈ బృందం దేవదత్తు సేతు పతి నాయకత్వంలో పర్యటించింది. ఈ సందర్భంగా చింతల పాలెం గ్రామ పంచాయితీ పరిధిలో చేపట్టిన అమృత సరోవర్ ట్యాంక్ అభివృద్ధి పనుల గురించి దాంతో ప్రజలు పొందే అవకాశాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయితీ పరిధిలో జల్ జీవన్ మిషన్ ఇంటింటికి ఇచ్చిన కుళాయి కనెక్షన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ అర్జున్ రావు, ఎ పిడి వెంకటస్వామి, ఎంపీడీవో జల జాక్షి,ఆర్ డబ్లూఏఇ రమేష్,ఇఓ ఆర్ డి అంజలి దేవి, ఎ పి ఓ నాగరాజు, చింతల పాలెం గ్రామ సర్పంచ్ హరిబాబు, ఎంపి టి సి మల్లీశ్వరి, కార్యదర్శి కిషోర్ బాబు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


# తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 10)

ధరల నియంత్రణలో భాగంగా వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ కమీషనర్, పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వారి సమక్షంలో ఈ నెల 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైస్ , పప్పుధాన్యాల మిల్లర్లు, హెూల్ సేల్ , రిటైల్ వ్యాపారస్థులు, ఇతర అనుబంధ సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చల సందర్భంగా దేశవాళీ కందిపప్పు ధర కేజీ ఒక్కింటికి రూ.160 నాణ్యమైన స్టీమ్ రైస్ (బి.పి.టి రకం) కేజీ రూ.49 చొప్పున, బియ్యం కేజీ రూ.48 చొప్పున వినియోగదారులకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా అందించుటకు ఆదేశించారు. అందులో భాగంగా ఈ నెల 11వతేదీ నుండి జిల్లాలోని ఒంగోలు పట్టణం నందలి లాయర్ పేట, దిబ్బల రోడ్, కొత్తపట్నం బస్టాండ్ సమీపంనందలి రైతు బజార్లలో, డి మార్ట్, రామనగర్, 7వ లైన్ ఎదురు నందు వినియోగదారుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడమైనది. ఈ 4 ప్రత్యేక కౌంటర్ల ద్వారా దేశవాళి కందిపప్పు, బి.పి.టి బియ్యం పైన తెలిపిన ధరలకు అందుబాటులో ఉంచబడును. రాబోయే రెండు మూడు రోజుల్లో జిల్లాలోని అన్ని బిగ్ చైన్ మార్కెట్లలో కూడా ఈ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. వినియోగదారులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# 13 నుండి శ్రీగిరిలో అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు

## 14న హనుమద్ హెూమం, పూర్ణాహుతి, వినోద్ కుమార్‌చే భక్తి గీతాల ఆలాపన
## 15 ఉదయం కేశవాచార్యులుచే సుందర కాండ పారాయణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ క్షేత్ర పాలకుడైన అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలను జూలై 13 నుంచి 15వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి వెల్లడించారు. 13వ తేదీ శనివారం ఉదయం శ్రీ అభయాంజనేయ స్వామి వారికి అభిషేకం, భక్తులచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ, సాయంత్రం అభయాంజనేయ స్వామి వారికె అర్చన, ఊంజల సేవ సందర్భంగా శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వీవీఎస్ వినోద్ కుమార్ చే భక్తి గీతాల ఆలాపన జరుగుతాయి. 14వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు హనుమత్ హెూమం, పూర్ణాహుతి నిర్వహిస్తారు. 15వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు ప్రముఖ హనుమదుపాసకులు డాక్టర్ పరాంకుశం కేశవాచార్యులుచే సుందర కాండ పారాయణ జరుగుతుంది. అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సనాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలలో పాల్గొనదలచిన భక్తులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆలయ నిర్వహకులు తెలిపారు.

# విద్యా శాఖ, గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో "బడికి పోదాం రా" కార్యక్రమం

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 10)

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పెద్దలు పనికి పిల్లలు బడికి వెళ్లాలని, ఆడపిల్లల చదువు అవనికి వెలుగు అని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మండల విద్యాధికారి యువి నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి గిరిజన కాలనీలో "బడికి పోదాం రా " కార్యక్రమంలో భాగంగా విద్యా శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రామస్తులు పాఠశాల నుంచి ఆడ పిల్లల చదువు - అవనికి వెలుగు, పెద్దలు పనికి పిల్లలు బడికి, బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి అంటూ నినాదాలు చేస్తూ వార్డు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు చదువు వల్ల మనిషి విజ్ఞానాన్ని పెంచుతుందని తెలిపారు. 6నుంచి 14 ఏళ్ల లోపు వయసు గల బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. బడి మధ్యలో మానేసిన పిల్లలను తల్లిదండ్రులు చొరవ తీసుకుని తిరిగి బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, బూట్లు అందించడంతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు పేర్కొన్నారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కులను కాపడాలంటే బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడానికి ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్ అండ్‌జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ పి నవ కుమార్, మోప్మా ఆర్‌పీలు లీలావతి, ఎస్కె మిస్కిన్, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డెంగీ కేసులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి

## అన్ని పాఠశాలల్లో నీటి ట్యాంకులను శుభ్రపరచాలి

## డెంగ్యీ వ్యాధిపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 10)**
ప్రకాశం భవన్ కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆధ్వర్యంలో డెంగీ మాసోత్సవం పై వివిధ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా జిల్లా వైద్యారోగ్యశాఖ ఇతర వివిధ లైన్ డిపార్ట్మెంట్ అధికారుల సహాయ సహకారాలతో జిల్లాలో ఎక్కడ డెంగీ కేసులు ప్రబలకుండా ముందు జగత్తలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో పనిచేయుచున్న అందరు ఎ.యన్.యంలు విధిగా వారికి కేటాయించిన గృహాలను సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వారి వివరములను నమోదు చేసి వెంటనే ప్రతిరోజు పై అధికారులకు తెలియపరచవలసినదిగా ఆదేశించారు. ఎక్కడైనా డెంగీ కేసు నమోదైనట్లయితే వెంటనే చికిత్స అందచేసి చుట్టు పక్కల గృహాలలో వ్యాధి ప్రబలకుండా ప్రభుత్వం వారి నిబంధనల ప్రకారం నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశమునకు హాజరుగు అధికారులందరూ విధిగా సమావేశానికి సంబంధించిన అన్ని రిపోర్ట్‌లతో హాజరు కావాలని ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పట్టణ, ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలలో పనిచేయుచున్న సిబ్బంది డెంగీ వ్యాధి హాట్ స్పాట్‌లను గుర్తించి వెంటనే ఇతర లైన్ డిపార్ట్మెంట్ వారి సమన్వయంతో సకాలములో మాస్ రక్త పరీక్ష నమూనాలను సేకరించి వెంటనే పరీక్షలకు పంపి పరిసరాలలో ఎక్కడ నీటినిల్వలు లేకుండా అన్ని గృహాములను సందర్శించాలన్నారు. అదేవిధముగా గ్రామం, వార్డులలో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పిల్లలకు డెంగీపై నివారణ సరైన అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆదేశిస్తూ మండలంలో ఉన్న అని పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ద్వారా పిల్లలకు కీటక జనిత వ్యాధులపై ప్రతి రోజు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాల, వసతి గృహాలలో నీటి ట్యాంక్‌లను ప్రణాళిక ప్రకారం శుభ్రపరచవలసినదిగా ఆదేశించారు. ఒంగోలు, ప్రకాశం జిలాల్లని జిల్లాలోని అన్ని మునిసిపాలిటీ కమిషనర్ , ఆరోగ్య అధికార్లను ఆదేశిస్తూ వారిపరిధిలోని అన్ని వార్డులలో ఫెవర్ సర్వేలను నిర్వహించాలని ఆవసరమైన చోట ఫాగింగ్ యంత్రము ద్వారా యాంటీ లార్వాల్ మెజర్స్ చేపట్టాలని ఆదేశించారు. ఒంగోలు మునిసిపాలిటీలో ఉన్న రెండు ఫాగింగ్ యంత్రములలో ఒకటి మాత్రమే పనిచేస్తుందని ఆరోగ్య అధికారి తెలుపగా వెంటనే ఫాగింగ్ యంత్రాన్ని రిపేరు చేసి ఉపయోగించాలని ఆదేశించారు. అందరు కమిషనర్లు, వైద్య అధికారులు, విద్యాశాఖ అధికారులు, మెప్మా సిబ్బంది.డిడి. సోషల్ వెల్ఫేర్, సమన్వయములో డెంగీ నివారణ చర్యలను నివారించాలని ఆదేశించారు. సిబ్బంది అందరు అత్యవసర పరిస్థితుల్లో ఎల్ల వేళల అందుబాటులో ఉండి విధులకు హాజరు కావలసినదిగా ఆదేశించారు. మండల జిల్లా స్థాయి అధికారులు అందరు ప్రత్యేకంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు.

### జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రం

జాతీయ కుష్టు వ్యాధి నిర్యులనా కార్యక్రం కింద ఈ నెల 18 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జరిగే కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కన్వర్జన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా కుష్టు, టిబి, ఎయిడ్స్ నివారణ అధికార డాక్టర్ సురేష్ కుమార్ కుష్టు వ్యాధికి సంబంధించిన లక్షణములను కార్యక్రమ వివరాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ మాగుంట రాఘవరెడ్డితో ఇమ్మడి కాశీనాథ్ భేటి




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 10)**
మార్కాపురం పట్టణం మాగుంట కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి, సురేష్ రెడ్డితో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ మల్లిఖార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, షఫీ, పిచ్చయ్య, శివ సింగ్, శివకృష్ణ , జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల వారికి రుణాలు మంజూరు చేయాలి

## జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 10)**
జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల అవసరాలకు తగినట్లుగా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. బుధవారం ఆమె అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విర్దేశించిన లక్ష్యం, వాస్తవ పంపిణీ వివరాలపై ఆమె ఆరా తీశారు. సమ్మిళిత ఆర్థిక వృద్ధితోనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని ఆమె స్పష్టం చేశారు. బ్యాంకర్లు కూడా ఈ దిశగా అన్ని రంగాలకు రుణాలు మంజూరు చేయాలని ఆమె సూచించారు. అనంతరం ఎల్.డి.ఎం. డి.రమేష్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో రుణాల పంపణీ లక్ష్యం రూ.17,988 కోట్లు కాగా 172.19 శాతంతో రూ.30,975 కోట్లు అందించామన్నారు. మొత్తంగా ప్రాధాన్యతా రంగాలకు 143.41 శాతం, ప్రాధాన్యేతర రంగాలకు 385.33 శాతం రుణాలు ఇచ్చామన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ విద్యా రుణాలతోపాటు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న పథకాలతో సంబంధం ఉన్న వాటికి సత్వరమే రుణాలు మంజూరయ్యేలా చూడాలని బ్యాంకర్లకు చెప్పారు. ఈ దిశగా 2024-25 ఆర్థిక సంవత్సర రుణ ప్రణాళికను త్వరగా ఖరారు చేయాలని ఆమె సూచించారు. రుణాల మంజూరులో సాంకేతిక సమస్యలు తలెత్తితే ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలని బ్యాంకర్లకు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ. లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ నాగ ప్రవీణ్ నాబార్డ్ డి.డి.ఎం. రవి కుమార్ పి.డి.సి.సి. బ్యాంకు సి.ఈ.ఓ. కోటిరెడ్డి, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మాపి.డి. రవి కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్. ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి. చేనేత జౌళీ శాఖ సహాయ సంచాలకులు బి.ఉదయ్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, రూడ్ సెట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చతుకుపాడు వద్ద బారులు తీరిన ట్రాక్టర్‌లు, టిప్పర్‌లు

## ఉచిత ఇసుక డంప్ వద్ద కిలోమీటర్ల మేర క్యూ క్రమ పద్ధతిలో ఉచిత ఇసుక లోడింగ్‌లో తలమునకలైన యంత్రాంగం




**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జులై 10)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుకు శ్రీకారం చుట్టిన ఉచిత ఇసుక విధానంతో కొండపి నియోజకవర్గం ఛతుకు పాడు డంప్ వద్ద ఇరువైపులా రహదారిపై ట్రాక్టర్‌లు, టిప్పర్‌లు బారులు తీరాయి. గత ప్రభుత్వ హయాంలో కుదేలైన నిర్మాణ రంగం ఒక్క సారిగా గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. నిర్మాణ రంగంలో ప్రధానమైనది ఇసుక కావడంతో ప్రభుత్వం గృహ నిర్మాణాలకు ఉచితంగా ఇసుక తరలింపునకు అవకాశం కల్పిస్తూ ఇటీవల డంప్ ల వద్ద ఉన్న ఇసుక నిల్వలకు ప్రభుత్వం ఒక విధానం తెచ్చి కార్యక్రమం ప్రారంభించింది. ప్రభుత్వం అమలులోకి తెచ్చిన విధానంతో గృహ నిర్మాణ దారులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను అనుసరించి ఉచిత ఇసుకను తీసుకు పోయేందుకు చతుకుపాడు డంప్ వద్ద వాహనాలతో నిరీక్షించడంతో కిలోమీటరుల దూరంలో వాహనాలు నిలిచి పోయాయి. దీంతో జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం నియమించిన కమిటీ తలలు పట్టుకుంటున్నారు. యంత్రాంగానికి పెద్ద సవాలుగా మారింది. ఎప్పటికి ఈ వాహనాలకు ఉచిత ఇసుక లోడ్ చేస్తారో, ఎప్పుడు ఇండ్లకి చేరుకోవాలో అర్థం కాక వాహనదారులు అయోమయంలో ఉన్నారు. ప్రభుత్వం, జిల్లా ఉచిత ఇసుక విధాన పర్య వేక్షణ, నియంత్రణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# శ్రీ లక్ష్మీ మెగా మొబైల్స్ షాప్‌ను ప్రారంభించిన టీడీపీ యువ నేత మాగుంట రాఘవరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)**
పట్టణంలోని శ్రీ లక్ష్మి మెగా మొబైల్స్ షాప్‌ను టీడీపీ యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెల్ షాప్ యజమాని పుట్ట నారాయణస్వామి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా మాగుంట రాఘవరెడ్డికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, మాజీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మాకినేని అమరసింహం, ఉలవ గోపి, తెలుగు యువత మండల అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, రాయపాటి అశోక్, గొల్లపూడి వీరనారాయణ, పొదిలి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డీజీపేట ఎంపీటీసీ మితికల గురవయ్యను పరామర్శించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, జులై 10)**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎంపీటీసీ మితికల గురవయ్యను వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఓబ్బిరెడ్డిపల్లి మితికల గురవయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వి.బైలు సర్పంచ్ వెంగళరావు, వాడ లక్ష్మిరెడ్డి , బత్తుల దేవరాజు, తమ్మిశెట్టి రమణయ్య, చీపి వెంకట రమణయ్య, బక్క జోసెఫ్ ,దేవదానం, ఏసురత్నం, భాగ్యరాజు, చీపి అంజి, షేక్ కాజవాలి, షేక్ గౌస్, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, గొబ్బెల్ల శ్రీను, సైకం ఏడుకొండలు రెడ్డి, యన్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సమస్యలతో మాగుంట రాఘవరెడ్డికి స్వాగతం పలికిన టీడీపీ నేతలు






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 10)

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి పొదిలి పర్యటన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనకు సమస్యలతో స్వాగతం పలికారు. రెండు ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొనేందుకు పొదిలికి వచ్చిన రాఘవరెడ్డిని పట్టణ, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పొదిలి పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో మంచినీటి సమస్య తీవ్రతను వారు వివరించారు. అంతేకాక పట్టణంలో కీలకమైన రహదారి విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణను ప్రజలు కోరుకుంటున్నారని ఆయన దృష్టికి నాయకులు తీసుకెళ్ళారు. అంతేకాక పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాలలో అధిక సంఖ్యలో ఉన్న పొగాకు రైతులు క్యూరింగ్ సమయంలో ప్రమాదాలు జరిగి బ్యారన్లు దగ్గమవుతున్న విషయం కొందరు రైతులు ఆయనకు



వివరించారు. పొదిలి కేంద్రంగా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతను వారు ఆయన దృష్టికి తీసుకుపోవడంతో సానుకూలంగా స్పందించారు. ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. సాగర్ మంచి నీరు, రహదారుల విస్తరణ, డ్రైనేజి వనతి మెరుగుదల వంటి సమస్యలను వివరించారు. జిల్లాలో టీఎన్ఎస్ఎఫ్‌లోని సమస్యలను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా రాఘవరెడ్డి



దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిలి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత, మాజీ జడ్పిటిసి కాటూరి వెంకటనారాయణ బాబు(పెద్దబాబు), మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్ (చిన్నబాబు), మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సోమిశెట్టి శ్రీదేవి, తెలుగు రైతు



రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు దివ్వెల మురళి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ ఎంపిటీసీ సభ్యులు డాక్టర్ ఇమాంసా, బెల్లంకొండ విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

### సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల డిమాండ్స్ డే సందర్భంగా ధర్నా, తహసీల్దార్ కు వినతి




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 10)

అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం అంగన్వాడీల కోర్కెల దినోత్సవ సందర్భంగా ఉలవపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ చంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఏ.పీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఉలవపాడు ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇందిరావతి అధ్యక్షత వహించింది. ఈ ధర్నాలో పాల్గొన్న జీవీబీ కుమార్ మాట్లాడుతూ 42 రోజుల అంగన్వాడీల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను జూలై నుంచి అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే అమలుకు పూనుకోవాలని కోరారు. పెరిగిన ధరలతో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని, కనీస వేతనం 26,000 చెల్లించాలని కోరారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామస్థాయిలో అక్కడక్కడ వేధింపులు వస్తున్నాయని, తక్షణమే ఆపాలని కోరారు. ఐదో తరగతి లోపు పిల్లలను అంగన్‌వాడీ సెంటర్ లోనే చేర్చాలనే జీవో ఇవ్వడం ద్వారా అంగన్వాడీ సెంటర్ లు బలోపేతం అవుతాయని కోరారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల న్యాయమైన కోరికలను పరిష్కారం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎం.పద్మ, కత్తి బుజ్జమ్మ, ఎస్.గీత,ఆర్. జయ, సురేఖ, కల్యాణి, ఏ. నాగమణి, సిహెచ్ పద్మజ, తిరుపతమ్మ, మారుతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బియ్యం, కందిపప్పు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 10)

ధరలు నియంత్రణలో భాగంగా వినియోగదారులకు బుధవారం ఒంగోలు నగరంలోని లాయర్ పేట, కొత్తపట్నం బస్టాండ్, దెబ్బల రోడ్, డి మార్ట్, బిపి.టీ బియ్యం, కంది పప్పు, ఈ నాలుగు సెంటర్లలో గవర్నమెంట్ నిర్మించిన రేటుకు ఇవ్వనున్నారు. రైతు బజార్లో మంగళవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ విజిట్ చేశారు. అదేవిధంగా రైతు బజార్లో కూరగాయలు రేట్లు అడిగి తెలుసుకున్నారు ఆయనతోపాటు అధికారులు, ఊతకోలు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# పెండింగ్ మెస్ చార్జీలు విడుదల చేస్తాం

### వసతి గృహాల్లో ఖాళీలు త్వరలో భర్తీచేస్తాం
### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జులై 10)

సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని,వసతి గృహాల్లో ఖాళీలు భర్తీ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. వెలగపూడిలోని సచివాలయంలో మూడో రోజు మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎస్.ఎఫ్.ఐ విద్యార్ది సంఘ నాయకులు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు వివిధ వర్గాల ప్రజలు మంత్రిని కలిసి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు తమ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వైసీపీ 5 ఏళ్ల పాలనలో సాంఘిక సంక్షేమ శాఖ వ్యవస్థ అంద పాతాళంలోకి వెళ్లిపోయిందని, కనీసం తమకు వేతనాలు కూడా సరిగా ఇవ్వలేదన్నారు. సరిపడా ఉద్యోగులు లేక ప్రిన్సిపాళ్లకు అధనంగా ఇతర ప్రాంతాల్లో మరొక పాఠశాలకు ఇన్చార్జిగా నియమించడంతో పని భారంతో



ఇబ్బందులు పడుతున్నామని, ఖాళీలు భర్తీ చేయాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వంలో కనీసం తమ సమస్యలు కూడా చెప్పుకునే వీలు ఉండేదని కాదని మంత్రికి తెలిపారు. ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో ఖాళీలు భర్తీచేస్తామని, సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలకు, పూర్వ వైభవం తీసుకొస్తామని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి అన్నారు. అనంతరం ఎస్.ఎఫ్.ఐ విద్యార్థులు మంత్రిని కలిసి వసతి గృహాల్లో మెస్ చార్జీలు పది నెలలుగా బకాయిలు ఉన్నాయని పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, వసతి గృహాల్లో విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ అందజేయాలని ప్రతి నెల మెడికల్ క్యాంపులు నిర్వహించాలని మంత్రిని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని మా ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని విద్యార్థులకు ఏ లోటు లేకుండా చూస్తామని మంత్రి అన్నారు.

## విద్యార్థులకు మెమొంటోలు అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర, మాగుంట రాఘవరెడ్డి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 10)

రాష్ట్రస్థాయి ఇంటర్మీడియట్ రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాగుంట చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాగుంట రాఘవరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు మెమొంట్లో పంపిణీ చేశారు, 20204 ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన స్థానిక ఎమ్మెస్సార్ జూనియర్ కాలేజ్ విద్యార్థులను వారు అభినందించారు, రాష్ట్రస్థాయిలో ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులు ర్యాంకులు సాధించడాని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి విద్యార్థులను అభినందించారు, బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల కోరికలను నెరవేర్చాలని ఆయన కోరారు, ర్యాంకులు సాధించిన సమీరా, తేజస్విని, షేక్ ఆర్షియా, మీసాల సౌమ్య, బత్తుల లక్ష్మీ ప్రసన్న, సొరసాని మాధవి, వేస పోగు అనూష, అను విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు, విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించేందుకు లెక్చరర్స్ కృషిని వారు అభినందించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ కాలేజ్ ప్రిన్సిపాల్ టి వెంకట్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకుడు షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.